ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -308 | పేజీలు - 8 వెల - 03/- | ఆదివారం 22 ఫిబ్రవరి 2026

# పరిశుభ్రతకు పెద్దపీట

**పాతవస్తువులు ఇస్తే నిత్యాసవర వస్తువులు ఇస్తున్నాం -పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా బాధ్యతే**

**స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో చెత్త ఏరివేత చేపట్టాం -వినుకొండ సభలో సీఎం చంద్రబాబు వెల్లడి**

పల్నాడు **ఫిబ్రవరి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 31 నాటికి చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు అన్నారు. మండలానికి ఒక స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని, వారానికి ఒకసారి గ్రామానికి స్వచ్ఛరథం వస్తుందని చెప్పారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన ' స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీలించారు. స్వచ్ఛ రథం వచ్చినప్పుడు పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు మీకు ఆదాయం వస్తుందని చంద్రబాబు అన్నారు. సరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. పరిశుభ్రత కోసం మనమంతా కంకణబద్ధులం కావాలన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని 2025 జనవరిలో ప్రారంభించాను.ఖమిగతా 2లో...




# అందుబాటులోకి ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్

**ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే**

**కారిడార్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.మిగతా 2లో...

# ఏపీ లిక్కర్ కేసులో వాసుదేవరెడ్డి అరెస్ట్

**ఏపీబీసీఎల్ మాజీ ఎండి వాసుదేవరెడ్డిని అరెస్ట్ చేసిన సీఐడీ**

**ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, కీలక పత్రాలు చోరీ చేశారంటూ కేసు నమోదు**

**ఇప్పటి వరకు అజ్ఞాతంలో ఉన్న వాసుదేవరెడ్డి**

అమరావతి,**ఫిబ్రవరి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ లిక్కర్ స్కామ్ దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా మరో అరెస్ట్ జరిగింది. ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషన్ (ఏపీబీసీఎల్) మాజీ ఎండీ, ఐఆర్టీఎస్ అధికారి వాసుదేవరెడ్డిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం స్కాంకు సంబంధించి విజయవాడలోని ఏపీబీసీఎల్ కార్యాలయం నుంచి ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, కీలక పత్రాలను చోరీ చేశారంటూ ఆయనపెమిగతా 2లో...



# ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ వ్యవహార శైలిపై జగన్ విమర్శలు

**ఏపీ సమ్మిట్‌లో నిన్న మధ్యాహ్నం యూత్ కాంగ్రెస్ కార్యకర్తల నిరసన**

**టీ షర్టులు విప్పేసి నినాదాలు చేసిన వైనం**

**అందరూ సిగ్గుపడేలా యూత్ కాంగ్రెస్ వ్యవహరించిందన్న జగన్**



అమరావతి,**ఫిబ్రవరి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సులో నిన్న మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎగ్జిబిషన్ హాల్ నంబర్-5 వద్ద నిరసనకు దిగారు. మిగతా 2లో...

# దిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

**ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్**

**నిఘా వర్గాల హెచ్చరికలు జారీ**

**ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర**



# అక్రమ వలసదారులను ఓటరు జాబితా నుంచే కాదు దేశం నుంచి తొలగిస్తాం



**నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమే: అమిత్ షా**

**అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని రాహుల్ గాంధీ చెప్పారన్న అమిత్ షా**

**కానీ కాంగ్రెస్‌కు వారే ఓటు బ్యాంకు కాబట్టి పంపించలేరని విమర్శ**

న్యూఢిల్లీ, **ఫిబ్రవరి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
నక్సల్స్ ను ఏరివేసినట్లే చొరబాటుదారులను కూడా ఏరివేయడం సాధ్యమేనని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. అసోంలోని కామ్‌రూప్‌లో పోలీస్ శాఖ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేశారు.మిగతా 2లో...

# దత్తత గ్రామం కొణిదెలలో అభివృద్ధి

**ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతున్న పవన్**

**సొంత ఖర్చులతో వాటర్ ట్యాంక్ ఏర్పాటు**



అమరావతి,**ఫిబ్రవరి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తనదైన శైలిలో పాలన సాగిస్తున్నారు. గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలంలోని కొణిదెల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారుమిగతా 2లో...

# కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి

**అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి**

**డిసిసి అధ్యక్ష పదవి ఎదిగేందుకు తొలిమెట్టు**

**ఎవ్వరికైనా మెరిట్ లిస్ట్ ప్రకారమే అవకాశం**

**భిన్నాభిప్రాయాలు పార్టీ కార్యకర్తల స్థయిర్యాన్ని దెబ్బతీస్తాయి**

**డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి**

వికారాబాద్, **ఫిబ్రవరి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.మిగతా 2లో...



# కోర్టు తీర్పుపై ట్రంప్ యుద్ధం..

**విదేశీ శక్తుల ప్రభావం ఉందంటూ సంచలన ఆరోపణలు!**

**సుప్రీంకోర్టు తీర్పు తీవ్ర నిరాశ కలిగించిందన్న ట్రంప్**

**న్యాయమూర్తులపై విదేశీ శక్తుల ఒత్తిడి ఉందేమోనని అనుమానం**

**కొత్తగా 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధింపు**

**అవసరమైతే వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక**



# పరిశుభ్రతకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగుతున్నాయి. పచ్చదనం–పరిశుభ్రత, నీరు–మీరుతో ప్రజల వద్దకు వస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటాం. నేను సీఎంగా వచ్చేనాటికి 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. దానిని క్రమంగా తొలగిస్తున్నాం. వర్షాలు పడినప్పుడు భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. కలుషిత నీళ్లు తాగితే డయేరియా వంటి అనేక సమస్యలు వస్తాయి. ప్రజలకు స్వచ్ఛమైన నీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం అని వివరించారు.

ప్రతి నెల మూడో శనివారం ఎక్కడ ఉన్నా కార్యక్రమానికి హాజరవుతున్నా. మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్తను వంద శాతం సేకరిస్తున్నారు. మార్చి 31 నాటికి గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిది. రాబోయే రోజుల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తుంది. ఇప్పటికే 'సూపర్ సిక్స్' హిట్ అయ్యింది. 'పేదల సేవలో' కార్యక్రమం కింద మొదటి తేదీనే ఇంటింటికి వస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద డబ్బులు ఇస్తున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లిస్తున్నాం అన్నారు. గిట్టుబాటు వచ్చే పంటలు వేయిస్తున్నాం. రైతులకు టెక్నాలజీ అలవాటు చేస్తున్నాం. అగ్రికల్చర్ నిపుణులను అందుబాటులో ఉంచుతున్నాం. రైతాంగం టెక్నాలజీని అందిపుచ్చుకుంటోంది. మైక్రో




ఇరిగేషన్, బిందుసేద్యం తదితర కార్యక్రమాలను నేనే ప్రారంభించానని వివరించారు. వారసత్వంగా వచ్చే పంటలే పండిస్తే ఆదాయం లేకుండా ఇబ్బందులు వస్తున్నాయి. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం. ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో రూ.5కే భోజనం పెడుతున్నాం. మెరుగైన జీవన ప్రమాణాల కోసం పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. ఆదాయం పెంచే మార్గాలను నేర్పించి వారిని ఆదుకుంటున్నాం అని అన్నారు. కొత్త విషయాలు నేర్చుకునేందుకు ముందుంటా. ఆదాయానికి చిరునామాగా మన రాష్ట్రం ఉండాలి. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారనేది ప్రజలు గమనించాలి. ఢిల్లీలో జరిగిన ఏఐ సమిట్‌కు కాంగ్రెస్ వాళ్లు ఆటంకం కలిగించారు. నిన్న ఢిల్లీలో కాంగ్రెస్ కార్యకర్తల వైఖరి చూసి చాలా బాధపడ్డా. దేశానికి ఎంతో మేలు చేసే కార్యక్రమాలకు అండగా నిలవాలని చంద్రబాబు అన్నారు.

# కోర్టు తీర్పుపై ట్రంప్ యుద్ధం..

న్యూఢిల్లీ,,**ఫిబ్రవరి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
తన పన్నుల విధింపు అధికారాన్ని కట్టడి చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన న్యాయవ్యవస్థపై ధ్వజమెత్తారు. ఈ తీర్పు దేశానికి తీరని అవమానమని, కొందరు న్యాయమూర్తులకు దేశం కోసం సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం లేదని విమర్శించారు. అంతటితో ఆగకుండా, ఈ తీర్పు వెనుక 'విదేశీ ప్రయోజనాలు' ఉన్నాయని, న్యాయమూర్తులు బయటి వ్యక్తుల ప్రభావానికి లోనయ్యారని సంచలన ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తనను ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు. పాత చట్టం (×జుజుూూ) కింద వేసిన పన్నులను కోర్టు కొట్టివేస్తే, తక్షణమే 'సెక్షన్ 122' కింద 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. "నేను ఎంత పన్ను వేయాలనుకుంటే అంత వేస్తాను. పాత చట్టాల కంటే ఇప్పుడు మా దగ్గర ఉన్నవి చాలా శక్తిమంతమైనవి. అవసరమైతే ఏ దేశంపైనైనా వాణిజ్య దిగ్బంధం విధిస్తాను, ఇతర దేశాల వాణిజ్యాన్ని దెబ్బతీసే అధికారం నాకుంది" అంటూ ఆయన తన దూకుడును ప్రదర్శించారు.

సుంకాల విధింపు వల్ల అమెరికాలో పరిశ్రమలు కళకళలాడుతున్నాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. జార్జియాలోని ఒక స్టీల్ ప్లాంట్ యజమాని తనను కలిసి "సార్, మిమ్మల్ని ముద్దు పెట్టుకోవాలని ఉంది" అని అన్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. విదేశీ వస్తువుల దిగుమతి ఆగిపోవడంతో అమెరికాలో నిరుద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్ (ఇశీష జీశీఅవం) 50 వేల మార్కును దాటిందని ఆయన గర్వంగా ప్రకటించారు.

సుప్రీంకోర్టు తీర్పుతో గతంలో వసూలు చేసిన సుమారు 175 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం ఇప్పుడు అనిశ్చితిలో పడింది. ఆ డబ్బును వెనక్కి ఇవ్వాల్సి ఉంటుందా? అన్న ప్రశ్నకు.. "కోర్టు ఆ విషయం గురించి చర్చించలేదు, దీనిపై మరో ఐదేళ్ల పాటు కోర్టులో పోరాటం సాగుతుంది" అని ట్రంప్ దాటవేశారు.

# కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

వారి అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు. రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం



కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని.. మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేడన్నారు. 'డీసీసీ అధ్యక్ష పదవి మీ ఉన్నతికి తొలిమెట్టు' అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకులను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. రాజకీయ వారసత్వం నుంచి షర్మిల వచ్చినా ఆమె అవకాశాలను తీసుకోలేదన్నారు. ముళ్లబాటలో కూడా ఏపీలో కాంగ్రెస్ కోసం షర్మిల కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజల దగ్గరికి వెళ్ళి రాజకీయాల్లో రాణించాలని షర్మిల చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాగా, డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు. అలాగే, రెండు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు

# ఆయేషా మీరా హత్య కేసు ముగింపు

**విజయవాడ సీబీఐ ప్రత్యేక కోర్టు తీర్పు**

**అవశేషాలను తల్లిదండ్రులకు అప్పగింత!**

**ఫిబ్రవరి 27న తెనాలిలో అంత్యక్రియలు**

అమరావతి,,**ఫిబ్రవరి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టించిన బీఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో విజయవాడలోని సీబీఐ ప్రత్యేక కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తును ముగిస్తున్నట్లు ప్రకటించిన న్యాయస్థానం.. వైద్య బృందం సేకరించిన ఆయేషా భౌతిక అవశేషాలను ఆమె తల్లిదండ్రులకు అప్పగించాలని సీబీఐని ఆదేశించింది. ఫిబ్రవరి 27న తెనాలిలో ప్రభుత్వ భద్రత నడుమ మత సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించాలని స్పష్టం చేసింది. ఆయేషా హత్య కేసులో నిందితులను గుర్తించడానికి తగిన ఆధారాలు లభించలేదని సీబీఐ ఇటీవల కోర్టుకు తుది నివేదిక



సమర్పించింది. ఈ నివేదికను తాజాగా న్యాయస్థానం ఆమోదించింది. దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు ఆయేషా మీరా మృతదేహానికి రెండో సారి పోస్టుమార్టం నిర్వహించారు. గాంధీ ఆసుపత్రి వైద్యుల అభిప్రాయం తీసుకున్న అనంతరం అవశేషాలను సీబీఐ కోర్టు ముందుంచారు. ఈ క్రమంలో తమ కుమార్తె అవశేషాలను అంత్యక్రియల నిమిత్తం తమకు అప్పగించాలని కోరుతూ ఆయేషా తల్లిదండ్రులు షంషాద్ బేగం, సయ్యద్ ఇక్బాల్ బాషా పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, ఫిబ్రవరి 27వ తేదీ తెనాలిలో అంత్యక్రియలు జరపాలని ఆదేశించింది. ఈ ప్రక్రియ మొత్తాన్ని సీబీఐ, రెవెన్యూ, పోలీసు అధికారులు, మత పెద్దల సమక్షంలో వీడియో రికార్డింగ్ చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అవశేషాల తరలింపునకు ప్రత్యేక వాహనం, ఎస్కార్ట్, భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2007లో విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్నంలోని హాస్టల్‌లో ఆయేషా మీరా దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే.

# అందుబాటులోకి ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్

(మొదటి పేజీ తరువాయి)

ఈ పర్యటనలో భాగంగా 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ–ఘజియాబాద్–మీరట్ 'నమో భారత్' రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్కారిడార్‌ను పూర్తిస్థాయిలో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ 'మీరట్ మెట్రో' సేవలను కూడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. తాజా ప్రారంభోత్సవంతో ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి మీరట్‌లోని మోదీపురం వరకు ప్రయాణ సమయం కేవలం 58 నిమిషాలకు తగ్గనుంది. ఇంతకుముందు ఈ ప్రయాణానికి దాదాపు మూడు గంటల సమయం పట్టేది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే మీరట్ మెట్రో, దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలవనుంది. మరో విశేషమేమిటంటే, ఒకే రైల్వే ట్రాక్‌పై రీజనల్ రైలు (నమో భారత్), లోకల్ మెట్రో (మీరట్ మెట్రో) నడవడం దేశంలో ఇదే తొలిసారి. ఈ కొత్త విధానం పట్టణ రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గడంతో పాటు పర్యావరణ హితమైన రవాణాకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం తెలిపింది.

## అక్రమ వలసదారులను ఓటరు జాబితా నుంచే కాదు దేశం నుంచి తొలగిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రమ వలసదారులను కేవలం ఓటరు జాబితా నుంచి మాత్రమే కాదని, దేశం నుంచి కూడా తొలగిస్తామని అన్నారు. చొరబాటుదారులు ఆక్రమించిన స్థలాల నుంచి వారిని తరిమికొడితే మరోచోట నివాసం ఏర్పరుచుకునే అవకాశం ఉందని, కాబట్టి వారిని దేశం నుంచే పంపించివేయాలని అన్నారు. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ చెప్పారని గుర్తుచేశారు. వారు చెప్పిన మాటలు విశ్వసించవద్దని, ఎందుకంటే వారికి చొరబాటుదారులే ఓటు బ్యాంకు కాబట్టి వారిని పంపించలేరని అన్నారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు అసోంకు ముప్పుగా పరిణమించాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి వస్తే కాంగ్రెస్ కట్టుబడి ఉంటే పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే ఐదేళ్ల కాలంలో అసోంను పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

# ఏపీ లిక్కర్ కేసులో వాసుదేవరెడ్డి అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదు అందింది. ఈ క్రమంలో ఆయనపై ఆధారాల ధ్వంసం, చోరీ, నేరపూరిత కుట్ర అభియోగాలతో 2024 జూన్‌లో కేసు నమోదు అయింది. ఈ కేసులో ఆయన ఏ2గా ఉన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఐడీ సోదాలకు వెళ్లిన సమయంలో వాసుదేవరెడ్డి పరారయ్యారు. అప్పటి నుంచి అజ్ఞాతంలో ఉండగా... తాజాగా సీఐడీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు.. అనంతరం విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి ఫిబ్రవరి 27 వరకు రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు వాసుదేవరెడ్డిని గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఈ సందర్భంగా సిట్ అధికారులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పలు కీలక విషయాలను వెల్లడించారు. ఈ మద్యం కుంభకోణంలో వాసుదేవరెడ్డి పాత్రే అత్యంత కీలకమని సిట్ నిర్ధారించింది. లభించిన సాంకేతిక ఆధారాలు, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు, విచారించిన సాక్షుల వాంగ్మూలాలన్నీ వాసుదేవరెడ్డి ప్రమేయాన్ని స్పష్టం చేస్తున్నాయని రిపోర్టులో పేర్కొంది. మద్యం అమ్మకాలు, కొనుగోళ్లు, ఆర్డర్లు, సరఫరా వరకు మొత్తం వ్యవహారాన్ని వాసుదేవరెడ్డి తన కనుసన్నల్లోనే నడిపారని సిట్ తెలిపింది కార్యకలాపాలు ఆన్‌లైన్‌లో ఉండగా, ఎలాంటి అనుమతులు లేకుండా వాటిని మ్యాన్యువల్‌గా మార్చడంలో ఆయన కీలకపాత్ర పోషించినట్లు తేలింది. ఈ కుంభకోణంలో ఒక సిండికేట్‌గా ఏర్పడి అధికారులు, సిబ్బందిని నడిపించారని, ఈ కేసులో A1గా ఉన్న రాజశేఖర్ రెడ్డి, అతని అనుచరుల ద్వారా సెటిల్‌మెంట్‌లు చేశారని సిట్ తన రిపోర్టులో వివరించింది.

## ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ వ్యవహార శైలిపై జగన్ విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

పదుల సంఖ్యలో వచ్చిన కార్యకర్తలు హఠాత్తుగా టీ–షర్టులు విప్పేసి భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారి టీ–షర్టులపై 'ఎప్‌స్టీన్స్ ఫైల్స్', 'మోదీ రాజీపడ్డారు' వంటి వాక్యాలు, ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫొటోలు ముద్రించి ఉన్నాయి. సదస్సుకు హాజరైన కొందరు ప్రతినిధులు నిరసనకారులను ప్రశ్నించగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. వెంటనే భద్రతా సిబ్బంది జోక్యం చేసుకుని నిరసనకారులను అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటన సదస్సు ప్రాంగణంలో కలకలం రేపింది. ఈ ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ఏఐ సమ్మిట్ లో మనమంతా సిగ్గుపడేలా యూత్ కాంగ్రెస్ వ్యవహరించిందని మండిపడ్డారు. మన రాజకీయాలు ఎటువైపు వెళుతున్నాయని ప్రశ్నించారు. మన దేశాన్ని ఎవరూ, ఎప్పుడూ కించపరచకూడదని చెప్పారు. మన మధ్య ఎలాంటి రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ... ప్రపంచం ముందు అందరం ఐక్యంగా ఉండాలని అన్నారు.

# ఢిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

న్యూఢిల్లీ,,**ఫిబ్రవరి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(రామ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో ఢిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్?ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందినీ చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం ఢిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

# దత్తత గ్రామం కొణిదెలలో అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

. గ్రామాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించిన పవన్ కల్యాణ్, ఇప్పుడు కోట్లాది రూపాయల నిధులతో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు. కొణిదెల గ్రామంలో దశాబ్దాలుగా వేధిస్తున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పవన్ కల్యాణ్ తన ఉదారతను చాటుకున్నారు. ప్రభుత్వంపై భారం పడకుండా, తన సొంత విరాళం రూ. 50 లక్షలతో అత్యాధునిక ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించారు. ఈ ట్యాంక్ ద్వారా సుమారు 2 వేల మంది గ్రామస్తులకు ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీరు అందనుంది. ఎండాకాలం ప్రారంభానికి ముందే ఈ పనులు పూర్తి కావడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేవలం తాగునీరు మాత్రమే కాకుండా, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామాభివృద్ధికి పవన్ కల్యాణ్ పెద్దపీట వేశారు. 'ప్లలె పండగ 1.0', 'ప్లలె పండగ 2.0', 'సాస్కి' మరియు 'గ్రామీణ రహదారి అభివృద్ధి సబ్ ప్లాన్' వంటి పథకాల ద్వారా సుమారు రూ. 6 కోట్లకు పైగా నిధులను గ్రామానికి కేటాయించారు. గ్రామమంతటా సిమెంట్ రోడ్ల నిర్మాణం, అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థ మరియు కాలువలు. పశువుల సంరక్షణ కోసం గోకులాలు., అర్హులైన పేదల కోసం ఇళ్ల నిర్మాణం,దత్తత హామీ నెరవేరుస్తూ.. మోడల్ విలేజ్‌గా మార్పు చేపట్టారు. 2019 ఎన్నికల సమయంలోనే కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక, రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని ఒక 'మోడల్ విలేజ్' గా తీర్చిదిద్దుతున్నారు. గ్రామస్తులు కోరిన ప్రతి అభివృద్ధి పనిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తూ, ప్రజలకు ఇచ్చిన మాటను పవన్ కల్యాణ్ నిలబెట్టుకుంటున్నారు.

# ఉగ్రవాదులకు కేరాఫ్ గా రాయచోటి స్థావరం..

## ముగ్గురు నేరస్తులు పదేళ్లుగా పోలీసుల కళ్లు కప్పి ఇక్కడే మకాం..

**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- ముగ్గురు నేరస్తులు పదేళ్లుగా పోలీసుల కళ్లు కప్పి ఏకంగా మకాం పెట్టేశారు. శాంతి భద్రతల ముప్పు అంచున ఒకప్పటి జిల్లా కేంద్రమైన రాయచోటి లో కరుడుగట్టిన నేరస్తులకు, అంతర్జాతీయ ఉగ్రవాదులకు కేరాఫ్ గా నిలుస్తోంది. బయట రాష్ట్రాల నుంచి కరుడుగట్టిన నేరస్తులు ఉగ్రవాదం మరకలు అంటిన వారు తలదాచుకోవడానికి రాయచోటినే ఎంచుకుంటున్నారు. అంటే నేరం చేయడం ఎంత తప్పు నేరాన్ని ప్రోత్సహించడం అంతకన్నా పెద్ద తప్పు. ఏడాది క్రితం తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇద్దరు అంతర్జాతీయ ఉగ్రవాదులు కొన్ని సంవత్సరాల కాలంగా రాయచోటి ప్రజలు, పోలీసుల కళ్లు గప్పి రాయచోటి ముస్లిం సోదరుల్లో కలిసిపోయి అనుమానం రాకుండా జీవించడాన్ని పోలీసు వర్గాలు నెగ్గుతేల్చాయి. వారికి రాయచోటి లో ఆశ్రయమిచ్చిన వారిని, వారికి వివాహాలు కావడానికి అమ్మాయిలను సమకూర్చిన వారికి, వారి జీవన విధానంలో తొంగిచూసిన వారికి వారెంత
మోస్ట్ వాంటెడో తెలియకుండా ఉంటుందా. తెలిసినా సరే ప్రభుత్వానికి సమాచారమివ్వకుండా వారి ఆచూకీ బయటికి పొక్కనేయకుండా కాపాడిన వారు అంతర్జాతీయ ఉగ్రవాదుల కంటే పెద్ద నేరస్తులే. తాజాగా రాయచోటిలో ముగ్గురు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ అచూకీ లభ్యమయింది. వారిలో ఒకరు పోలీసుల అదుపులో ఉండగా మరొకరు సౌదీ అరేబియాలో ఇంకొకరు బెంగళూరులోనూ ఉన్నట్టు తెలుస్తోంది. కర్ణాటక రాష్ట్రం మంగళూరుకు చెందిన నసీర్ ను మంగళవారం కర్ణాటక, రాయచోటి పోలీసులు సంయుక్తంగా రెక్కీ నిర్వహించి వల పన్ని పట్టుకున్నారు. అతని తో పాటు మరో ఇద్దరు కూడా మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ కోసం పోలీసులు జల్లెడ పడుతున్నారు. పోలీసులకు చిక్కిన నసీర్ అసలు పేరు సఫాన్ హుస్సేన్ హమబి. రాయచోటీ లో మాత్రం షేక్ యూసఫ్ గా చలామణి అవుతున్నట్టు పోలీసు విచారణలో బట్టబయలైంది. పాస్ పోర్టులో అతని పేరు ఉమర్ మహమ్మద్ షాహిర్ గా ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. ఇతనిపై కర్ణాటక రాష్ట్రంలో మొత్తం 26 కేసులున్నాయి. వాటిలో 13 కేసులు విచారణలో ఉన్నాయి. రెండు కేసుల్లో జీవిత ఖైదు పడినట్టు సమాచారం. మరో నాలుగు హత్య కేసులు విచారణలో ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రంలో నమోదైన ఈ నేరాలను తప్పించుకోవడానికి నసీర్



మంగళూరు నుంచి రాయచోటికి వచ్చేసి ఇక్కడే మక్కాం పెట్టినట్టు పోలీసులు వెల్లడించారు.

**వీరికి రాయచోటి లో ఓ పార్టీ నేత అండదండలు -**
కర్ణాటక రాష్ట్రంలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ గా పేరుగాంచిన నసీర్ రాయచోటిలో నివసించడానికి గతంలో ఓ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ముస్లిం మైనార్టీ నాయకుడు అండదండలు అందించినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. అక్కడ నుంచి ఆధార్ కార్డు తయారీ, పాస్ పోర్ట్ తయారీ, పోలీసుల కళ్ళు కప్పి తప్పించుకునే ట్రిక్కులు వంటి అంశాలలో ఆ నేత నసీర్ కు సహకరిస్తున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇవి రుజువైతే వీలైనంత త్వరలో అతన్ని అరెస్టు చేసి కర్ణాటక తరలించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇక ఆ నేరస్తుడికి రాయచోటి పట్టణంలో వివాహం చేస్తే స్థానిక బలం పెరుగుతుందని భావించి కొత్తపల్లిలోని ఓ యువతిని మాట్లాడి వివాహం చేసినట్టు కూడా తెలుస్తోంది. దీంతో నసీర్ రాయచోటి వాసిగా అందరికీ పరిచయమమవుతూ వస్తున్నాడు. మొత్తంగా నసీర్ అరెస్టుతో అతనికి ఆశ్రయమిచ్చిన వారు వివాహం చేసి సహకరించిన వాళ్లు సైతం కటకటాలపాలుగాక తప్పదని పలువురు అంటున్నారు.

**- చిన్నతనం నుంచే నేర చరిత్ర -**
రాయచోటిలో పోలీసులకు చిక్కిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ చిన్నతనం నుంచే నేర చరిత్రను కలిగున్నట్టు పోలీసుల విచారణలో తేలింది. హత్యలు, అత్యాచారాలు వంటివి అతనికి చాలా చిన్న పనుల్లా కనిపిస్తున్నట్టు పోలీసు వర్గాలు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే తనపై 26 కేసులు ఉండగా అందులో సుమారు పది కేసులు పోలీసులను చంపడానికి ప్రయత్నించిన కేసులేనని పోలీసుల నుంచి కథనం.

**మరో ఇద్దరి కోసం పోలీసులు గాలింపు..**
నసీర్ సోదరులుగా చలామణి అవుతూ ఎన్నో నేరాల్లో నిందితులుగా ఉన్న షేక్ మహమ్మద్ సాదిక్ అలియాస్ సంసుద్దీన్, షేక్ ఇర్ఫాన్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. వీరిద్దరిలో ఒకరు సౌదీ అరేబియాలోను, ఇంకొకరు బెంగళూరు లోనూ ఉన్నట్టు తెలుస్తోంది. వీరు ముగ్గురూ మంగళూరుకు చెందిన వారిగా పోలీసులు అనుమానిస్తున్నారు. వారు ముగ్గురు అన్నదమ్ములుగా రాయిచోటీ లో చలామణి అవుతూ చికెన్ పకోడీ వ్యాపారాలు, తోపుడుబండ్లపై ఎర్రగడ్డలు టమోటాల వ్యాపారాలు, పండ్ల వ్యాపారాలు చేసుకుంటూ గల్ఫ్ దేశాలకు తరచుగా వెళ్లి వచ్చే వారని స్థానికులు చెబుతున్నారు. వీరిలో ఇరువురు రాయచోటి లోని కొత్తపల్లి లో వివాహాలు చేసుకున్నారు. ఈ ముగ్గురిలో నసీర్ రాయచోటి పట్టణం కొత్తపల్లికి చెందిన ఇస్మాయిల్, సిరాజ్ ఉన్నిసా కుమార్తె రేష్మ సుల్తానాను వివాహం చేసుకున్నాడు. 2021లో నసీర్ 8న వివాహం జరగ్గా ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. షేక్ మహమ్మద్ సాదిక్ కూడా రాయచోటిలోనే వివాహం చేసుకున్నారు. వీరిలో పోలీసుల అదుపులో ఉన్న నసీర్ కు రాయచోటి పట్టణంలో కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నట్టు తెలుస్తోంది.

**అన్నమయ్య ఎస్పీకి కర్ణాటక డిజిపి ప్రశంసలు..**
కరుడుగట్టిన నేరస్తులను పట్టుకోవడం లో అన్నమయ్య ఎస్పీ ధీరజ్ చూపిన చొరవకు కర్ణాటక డీజీపీ ప్రశంసించారు. నెల రోజుల క్రితమే కర్ణాటక నుంచి కొంత మంది పోలీసులు రాయచోటికి వచ్చి ఎస్పీ ధీరజ్ ను కలిసి వివరించినట్టు తెలుస్తోంది. నెల రోజుల నుండి వేచి చూస్తున్న రెండు రాష్ట్రాల పోలీసులు తాజాగా రెక్కీ నిర్వహించి ఏకధాటిగా దాడులు నిర్వహించి వలపన్ని పట్టుకున్నారు. మొత్తంగా చూస్తే రాయచోటి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే బాంబుగా మారిందని ఆ ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు..

# జల్సాలకు అలవాటు పడిన ఇద్దరు అంతర్ జిల్లా దొంగలు అరెస్ట్

### రూ. 25 లక్షలు విలువ చేసే బంగారు వెండి ఆభరణాలు, రెండు మోటార్ సైకిళ్లు స్వాధీనం

### నేరస్తుల గుట్టురట్టు చేసిన అనంతపురం పోలీసులువివరాలు వెల్లడించిన అర్బన్ డీఎస్పీ





**రిపబ్లిక్ క్రైమ్, ఫిబ్రవరి 21, అనంతపురం**
జల్సాలకు అలవాటు పడి ఖాళీగా ఉన్న ఇళ్లను రిక్కీ నిర్వహించి, ఇంటి యజమానులు బయటకు వెళ్లే సమయాన్ని నిర్ధారించి రాత్రి వేళల్లో ఇద్దరు వ్యక్తులు దొంగతనాలకు పాల్పడుతున్నారు. నిర్మానుష్య ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ఇనుప రాడ్లు, కట్టర్లు ఉపయోగించి ఇంటి తాళాలు బీరువాలు పగలగొట్టడం బంగారు, వెండి ఆభరణాలను అపహరించడం వృత్తిగా ఎంచుకున్నారు. దీంతో వచ్చిన దొంగ సొత్తును అమ్ముకొని జల్సాలు చేసేవారు. ఈ ఇద్దరు వ్యక్తులు కలిసి ద్విచక్ర వాహన నెంబర్ ప్లేట్లను మార్చి గుర్తుపట్టకుండా జాగ్రత్తలు పాటించేవారు. వీరు అనంతపురం వన్ టౌన్, కడప వన్ టౌన్, గుత్తి టౌన్, బుక్కరాయసముద్రం ఇలా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో వివిధ దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ ఇద్దరు వ్యక్తులను అనంతపురం పోలీసులు శనివారం చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేశారు.

**పామిడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోక్సో కేసు**
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో డీఎస్పీ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సులభంగా డబ్బులు సంపాదించాలి అనే ఉద్దేశంతో తాళం వేసిన ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను త్రీ టౌన్ పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారన్నారు. వీరు నుంచి రూ. 25 లక్షల విలువచేసే బంగారు, వెండి ఆభరణాలతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్ట్ అయినా నిందితుల వివరాలను అనంతపురం డిఎస్పి వెల్లడించారు. భాష అలియాస్ కురువ రామాంజనేయులు (26), నవోదయ కాలనీ అనంతపురం, ప్రస్తుతం చంద్రబాబు కొట్టాలో నివాసం ఉన్నాడు. వల్లెపు ప్రసాద్ (29), చిన్న చౌక్, శ్రీరామ్ నగర్, సబ్ జైలు వద్ద వైయస్సార్ కడప జిల్లా. ఈ ఇద్దరు వ్యక్తుల నుంచి భారీగా
నెక్లెస్ లు, గొలుసులు, ఉంగరాలు, కమ్మలు, మాటీలు తదితర 143 గ్రాముల బంగారం నగలను, వెండి ఆభరణాలు, కడియాలు, కాళ్ల పట్టీలు తదితర 500 గ్రాముల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనపరచుకున్నారన్నారు. భాషా అనే వ్యక్తి బేల్దారు పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడని, వచ్చే డబ్బులు సరిపోక జల్సాలకు అలవాటు పడి తాళం వేసి నీళ్లలో దొంగతనాలు చేస్తున్నాడన్నారు. గతంలో ఇతనిపై గుంతకల్, అనంతపురం వన్ టౌన్, త్రీ టౌన్, ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలు చేయగా ఫోర్త్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారన్నారు. ఆ దొంగతనం కేసులలో కొన్ని కేసులు కొట్టివేశారని, మరి కొన్ని కేసుల్లో శిక్ష పడ్డాయన్నారు. ఇతనిపై పామిడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోక్సో కేసు వారెంట్ పై అరెస్ట్ చేసి కడప జైలుకు పంపారన్నారు. అక్కడ పల్లెపు ప్రసాద్ తో పరిచయం ఏర్పరచుకొని జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఇద్దరు కలిసి కడప వన్ టౌన్ పరిధిలో రెండు మోటార్ సైకిళ్లు, మూడు ఇండ్లలోనూ..తిరిగి గుత్తి, బుక్కరాయసముద్రం, అనంతపురం వన్ టౌన్, త్రీ టౌన్ స్టేషన్ల పరిధిలో తాళం వేసిన ఇళ్లల్లో దొంగతనాలు చేసి దొంగలించిన ఆభరణాలను భాష ఇంటి వద్ద దాచిపెట్టి శనివారం అమ్ముకుందామని అనంతపురం టౌన్ లోకి దొంగలించిన మోటార్ సైకిళ్ల తో వస్తుండగా పోలీసులకు




పట్టుబడ్డారు. భాష అలియాస్ కురవ రామాంజనేయులు పాత నేరస్థుడు ఇతనిపై ఇప్పటికే 15 కేసులు, ఇళ్ల దొంగతనాలతో పాటు ఫోక్సో, కేసు, మర్డర్ కేసు కూడా ఉన్నాయన్నారు.

**ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నిం**
అరెస్టు నేపథ్యం ... ప్రత్యేక పోలీసుల బృందాల ఆధ్వర్యంలో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. శనివారం నగరంలోని నడిమి వంక వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో హోండా యాక్టివ్, షైన్ బండి అనుమానాస్పదంగా వస్తున్నారు. ఆ ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు అప్రమత్తమై అర్బన్ డిఎస్పి పర్యవేక్షణలో సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, జైపాల్ రెడ్డి, శేషగిరి, రాగిరి రామయ్య, ఎస్సైలు రాజశేఖర్ రెడ్డి, తులసన్న, శరత్ చంద్ర ఆధ్వర్యంలో త్రీటౌన్, సిసిఎస్ పోలీసు సిబ్బంది కలిసి వారిని సంయుక్తంగా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## కుక్కల దాడిలో ఐదు గొర్రెలు మృతి.



**కుప్పం. ఫిబ్రవరి 21(రిపబ్లిక్ న్యూస్).**
కుప్పం మండలం మల్లానూరు పంచాయితికి చెందిన కృష్ణాపురం గ్రామంలో అర్ధ రాత్రి 12గంటల సమయంలో కుక్కల దాడిలో ఐదు గొర్రెలు మృతి చెందాయి. మూడు గొర్రెల ఆచూకీ తెలియడం లేదని గొర్రెల యజమాని మునస్వామి తెలిపారు.మల్లానూరులో వీధి కుక్కలు పదుల సంఖ్యలో గుంపులు గుంపులుగా చేరి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వీధి కుక్కలను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారని వేచి చూడాలి.

## తెలుగు భాషోపాధ్యాయుని ఆధ్వర్యంలో కేజీబీవీలో అంబరానంటిన మాతృభాష దినోత్సవ వేడుకలు..



**అన్నమయ్య జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని కురబలకోట మండల కేంద్రమైన స్థానిక కేజీబీవీలో తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగు భాషోపాధ్యాయుని నిర్మల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృబాషా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మాతృభాష యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ పిల్లలందరూ తెలుగుదనం ఉట్టిపడే సాంప్రదాయ దుస్తులలో, తెలుగు సాహిత్య పాటలు, పద్యాపఠన పోటీలతో, కవితల పోటీలు, కథల పోటీలను నిర్వహించి విజేతులకు ఉచితంగా బహుమతులు అందజేశారు. విద్యార్థినీలు చక్కటి నృత్యాలతో తోటి విద్యార్థినీల కేరింతలతో సంబరాలు అంబరాన్నంటాయి. అనంతరం విద్యార్థినీలచే ర్యాలీ నిర్వహించి తెలుగు భాషా రాహిత్యుడు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి తెలుగు భాష యందు తెలుగు లెస్స అంటూ గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని నిర్మల విద్యార్థినీలకు తెలిపారు. విద్యార్థినీలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి తన సాహిత్యంతో, తన సాంఘిక సంస్కరణా దృక్పథంతో ఎన్నో తరాల పై చెరగని ముద్ర వేసిన మహానుభావులు మనగిడుగు వెంకట రామమూర్తి అని శనివారం రోజున ఆయన జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఆయనకు నివాళులర్పించి పిల్లలకు ఉపదేశిస్తారని విద్యార్థినీలకు తెలుగు భాషోపాధ్యాయుని నిర్మల తెలిపారు. చివరగా పిల్లలు, సిబ్బందికీ మరియు ఇతరులకు మిఠాయిలు పంచిపెట్టి కార్యకమాన్ని విజయవంతం చేశారు..

# స్వచ్ఛరథం ప్రారంభం

### "చెత్తకు సరుకులు"తో పరిశుభ్రతకు కొత్త అడుగు

### ఎంపీడీవో భాస్కర్, టీడీపీ నాయకులు



**శింగనమల సంక్షేమం, ఫిబ్రవరి 21,( రిపబ్లిక్ న్యూస్ ):**
మండల కేంద్రంలోని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వచ్ఛరథం" కార్యక్రమాన్ని శనివారం ఎంపీడీవో భాస్కర్, టీడీపీ నాయకులు ఘనంగా ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద"చెత్తకు సరుకులు" అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్, ఇనుప వ్యర్థాలు, పాత పుస్తకాలు, అట్టపెట్టెలు, బాటిళ్లు, స్టీల్, అల్యూమినియం తదితర పునర్వినియోగ వ్యర్థాలను ప్రజలు అందజేసి, వాటి బదులుగా ఉపయోగకరమైన సరుకులు పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.స్వచ్ఛరథం ద్వారా మండల వ్యాప్తంగా పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామాలు, కాలనీలు పరిశుభ్రంగా ఉండేందుకు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సహకారంతో మండలాన్ని ఆదర్శవంతమైన స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దాలనే ఆకాంక్షను నాయకులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు, మండల కన్వీనర్ మారుతి నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి అనిల్ కుమార్ యాదవ్, ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ, క్లస్టర్ పరుశురాం, డాల్ వీరనారాయణ, మల్లి, సురేష్, మహేష్, ముని, డీలర్ సత్యనారాయణ, డీలర్ మసూద్ వలి, వెంకటరాముడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చదువును ఆస్వాదించాలి

### -చిప్పగిరి ఎస్సై సివి నరసింహులు



**చిప్పగిరి, ఫిబ్రవరి, 21,( రిపబ్లిక్ న్యూస్)**
ప్రతి విద్యార్థి చిన్న వయసు నుండే క్రమశిక్షణ ఆసక్తి, స్థిరమైన ప్రణాళిక అవసరమని, చదువును ఆస్వాదిస్తూ అర్థం చేసుకొని చదవడం ద్వారా మంచి మార్కులు జ్ఞానాన్ని సంపాదించవచ్చని, నైపుణ్యాలను పెంపొందించుకుంటే జీవితంలో ఉన్నత స్థాయిని చేరుకోవచ్చని చిప్పగిరి ఎస్సై సివి నరసింహులు తెలిపారు,మహిళలు నేరాలపై ధైర్యంగా ముందుకు వచ్చి పిర్యాదు చేయాలని కోరారు, స్థానిక జడ్పీ హై స్కూల్ నందు నందు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు వ్యక్తిగత భద్రత సైబర్ నేరాల నివారణ డిజిటల్ జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించి ,ఏదైనా సమస్య ఉంటే 1930 కి కాల్ చేయాలని కోరారు, ఐవిఆర్ కాల్స్, మహిళలపై భద్రతా చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# మడకశిరలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## 104 మంది లబ్ధిదారులకు రూ.75.72 లక్షల చెక్కులు

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేతుల మీదుగా చెక్కుల అందజేత



**మడకశిర, (ప్రజా రిపబ్లిక్) ఫిబ్రవరి 21:** మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 104 మంది లబ్ధిదారులకు రూ.75,72,911 విలువైన చెక్కులు అందజేశారు. జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు సభ్యులు పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. చెక్కులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు స్వయంగా లబ్ధిదారుల చేతికి అందజేయడం విశేషం. ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందుతోందని, ఈ నిధి అనేక కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. వైద్య చికిత్స, ప్రమాదాలు, అనుకోని సమస్యలు ఎదురైనప్పుడు ఈ నిధి ద్వారా అందే సహాయం ఎంతోమందికి ప్రాణాధారంగా మారుతోందని ఆయన అన్నారు. లబ్ధిదారుల స్పందన చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయనిధి తమ జీవితాల్లో వెలుగుని నింపిందని, ఈ సహాయం వల్ల కుటుంబాలు కష్టకాలం నుంచి బయటపడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వైద్య చికిత్స కోసం సహాయం పొందిన వారు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక ప్రాధాన్యంఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సహాయనిధి ప్రజలకు చేరువవుతున్న విధానం స్పష్టమైంది. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చూపుతున్న స్పందనకు స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.---

# పోలీసు కార్యాలయాల్లో 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్..!

## మన ఇల్లు ఎంత ముఖ్యమో - పని చేసే చోటు కూడా అంతే పరిశుభ్రత ముఖ్యం.. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి







**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 20 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :– ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ పరిశుభ్రతకు అడుగులేసింది. పరిశుభ్రత ముఖ్యమేనని ముందుకు కదిలింది. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు మరియు పోలీసు కార్యాలయాల్లో శనివారం భారీ ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ కార్యాలయాల్లో శ్రమదానం చేస్తూ అందర్నీ ఆశ్చర్యపరిచారు. జిల్లా ఎస్పీ కార్యాలయంతో పాటు పోలీస్ పరేడ్ మైదానం, స్పెషల్ బ్రాంచ్, డీసీఆర్బీ, పాస్ పోర్ట్ సెక్షన్, సైబర్ క్రైమ్, ఐటీ కోర్ టీమ్, కమ్యూనికేషన్ మరియు సాయుధ బలగాల కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది ముందుకు కదలి మేము సైత మంటూ స్వచ్ఛందంగా శ్రమదానం చేసి అందర్నీ ఆశ్చర్యపరిచారు. పోలీసు వాహనాల విభాగం, హోంగార్డ్స్ కార్యాలయం సహా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ప్రాంగణాలను సమగ్రంగా శుభ్రం చేసి, వ్యర్థాలను తొలగించారు.

### ఆరోగ్యమే మహాభాగ్యం - జిల్లా ఎస్పీ

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటారో, విధి నిర్వహణ చేసే కార్యాలయాలను కూడా అంతే ముఖ్యంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. "పరిశుభ్రమైన వాతావరణం సిబ్బంది మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కార్యాలయ ప్రాంగణాలు శుభ్రంగా ఉంటే డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని సమాజానికి రక్షణ కల్పించే పోలీసులు పరిశుభ్రత విషయంలోనూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు." ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# వైఎస్ఆర్ సీపీ రాయచోటి నియోజకవర్గ ఐటీ టీం తో ఓపెన్ హార్ట్

## - వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి -రాయచోటి అభివృద్ధికి ఐటీ రంగం కీలకం..



**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 21 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :– రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో గల వైఎస్ఆర్ సీపీ కార్యాలయం లో రాయచోటి నియోజకవర్గ ఐటీ బృందంతో శనివారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆత్మీయ సమావేశం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐటీ సభ్యులకు శ్రీకాంత్ రెడ్డి స్పష్టమైన సందేశాలు ఇస్తూ ప్రస్తుతం చేపట్టబోయే కార్యచరణ పై దిశానిర్దేశం చేశారు. రాయచోటి జిల్లా కేంద్రంగా రూపుదిద్దుకునే సమయంలో యూనివర్సిటీ, కేంద్రీయ విద్యాలయాల మంజూరు కొరకు తన వంతుగా ఎంతో కృషి చేశానని ఈ సందర్భంగా వెల్లడించారు. రాయచోటిని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయించడం అభివృద్ధి దిశగా తీసుకున్న కీలక నిర్ణయమని పేర్కొన్నారు.

**ఐటీ యువతే రాయచోటి భవిష్యత్తు..**
రాష్ట్రానికి చెందిన ఐటీ నిపుణులు దేశ విదేశాల్లో ప్రతిభ చాటుతూ తమ స్వగ్రామాలభివృద్ధికి తోడ్పడటం గర్వ కారణమన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో పనిచేస్తున్న యువతకు గ్రామీణ వాతావరణంలోనే సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో గత జగన్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేసి, కొన్నింటికి భవన నిర్మాణాలు పూర్తి చేశామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటి అభివృద్ధిని పట్టించుకోక పోవడం దురదృష్ట కరమన్నారు. జగన్ ఈ సారి మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఉండుంటే రాయచోటిలో చిన్న స్థాయి స్టార్టప్ కంపెనీలు ఇప్పటికే ప్రారంభమయ్యేవని తెలిపారు. స్టార్టప్స్‌కు ప్రోత్సాహంగా ప్రత్యేక బిజినెస్ బిల్డింగ్‌లు నిర్మించే ఆలోచనలు ఉన్నాయని వెల్లడించారు. భవిష్యత్తులో ఐటీ రంగంలో చిన్న కంపెనీలు స్థాపించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కట్టుదిట్టంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**వైఎస్ఆర్ దూరదృష్టి పేద విద్యార్థులకు వరం..**
దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వల్లే పేద విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి చేసి ఉన్నత హోదాల్లో స్థిరపడ్డారని స్పష్టం చేశారు. ఆ దూరదృష్టి వల్లే నేడు ఐటీ రంగంలో రాయచోటి యువత సత్తా చాటుతోందన్నారు.

**రాయచోటిలో బలమైన ఐటీ టీమ్ లక్ష్యం..**
రాష్ట్రంలోనే రాయచోటి ని బలమైన ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దే సంకల్పంతో ఉన్నామని స్పష్టం చేశారు. ఐటీ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరితో మమేకమై, సమన్వయం పెంపొందించి, అభివృద్ధి కార్యాచరణను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఇక రాజకీయంగా కూడా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ఐటీ విభాగం కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలు, రైతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశనంతరం ఐటీ బృంద సభ్యులతో మమేకమై, వారి కోరిక మేరకు గ్రూప్ ఫోటోలకు దిగారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ ఐటీ విభాగానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# జంబులబండలో శ్రీ కొల్లాపురమ్మ శ్రీ దుర్గమ్మ జాతరకు ఆహ్వానం





**గుడిబండ, (రిపబ్లిక్ న్యూస్) ఫిబ్రవరి 21:**
గుడిబండ మండలంలోని జంబులబండ గ్రామపంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ కొల్లాపురమ్మ, శ్రీ దుర్గమ్మ జాతర మహోత్సవం ఫిబ్రవరి 22 నుండి 25, 2026 వరకు వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, ఆయన సతీమణి ఉమాదేవి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి లను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. గ్రామ ప్రజల ఉత్సాహం, భక్తి, సంప్రదాయ వైభవం కలిసిన ఈ జాతరలో ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు, హరినామసంకీర్తనలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు విచ్చేసి పాల్గొని దేవీ కృపను పొందాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఈ జాతర ద్వారా గ్రామీణ సంప్రదాయాలు, ఆధ్యాత్మికత, సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.ద

# లింగ నిర్ధారణ చట్ట విరుద్ధం

## ఆర్డీఓ కేశవ నాయుడు



**అనంతపురం వైద్యం, ఫిబ్రవరి 21,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చట్ట విరుద్ధమని ఆర్డీవో కేశవ నాయుడు పేర్కొన్నారు. పరీక్షలు నిర్వహించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హెచ్చరించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం అనంతపురం ఆర్డీవో కార్యాలయంలోని తన ఛాంబర్ లో డివిజనల్ స్థాయి అప్రా ప్రీయేట్ అథారిటీ కమిటీ సమీక్ష సమావేశంను తన అధ్యక్షతన నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.

**వివక్షతను అరికట్టే చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తాం**
ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం నేరమని అన్ని స్కానింగ్ కేంద్రాల నిర్వహకులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. చట్ట విరుద్ధంగా స్కానింగ్ చేసినట్లు నిరూపణ అయితే అనుమతులు రద్దుచేసి జరిమానాతో పాటు, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆర్డీవో స్పష్టం చేశారు. పిసి , పి ఎన్ డి టి చట్టాన్ని పకడ్బందీగా సలహా కమిటీ క్షేత్రస్థాయిలో అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆడపిల్లల జననాల సంఖ్య తగ్గుదల శిశు లింగ నిర్ధారణ లింగ వివక్షతను అరికట్టే ఈ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తామని ఆర్డీవో పేర్కొన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ, ఇతర శాఖల సమన్వయంతో లింగ నిర్ధారణ పరీక్షలను డివిజన్లో పూర్తిగా నిరోదించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నగరంలోని ప్రధాన జనసంచార ప్రదేశాలలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన మేరకు ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేయాలని తెలిపారు.

**మందులను విక్రయించడం పట్ల ప్రత్యేక నిఘా**
డివిజన్ స్థాయిలో కళాశాలల విద్యార్థినిలకు, వారి తల్లిదండ్రులకు ఈ చట్టంపై పూర్తి స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బాలవివాహాల నిర్మూలనకు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. యుక్త వయస్సు గర్భధారణలను నివారించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా లేదా అట్టివారిని ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పక తీసుకుంటామని తెలియజేశారు. మరి ముఖ్యంగా వైద్యుల సూచనలు సలహాల (ప్రిస్క్రిప్షన్ )మేరకు మాత్రమే మెడికల్ షాపులలో మందులు అమ్మాలని, అందుకు విరుద్ధంగా ప్రిస్క్రిప్షన్ కు బదులుగా నిర్దిష్ట ఔషధాలు కాకుండా మందుల షాపుల యాజమాన్యాలు మందులను విక్రయించడం పట్ల ప్రత్యేక నిఘా ఉంచాలని కమిటీ సభ్యులను ఆర్డిఓ కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో తో పాటు 4వ పోలీస్ స్టేషన్ సి.ఐ. జగదీష్, డెమో నాగరాజు, పర్యవేక్షణ అధికారి ఆశారాణి, డా. రవి కుమార్, డా.శ్రీధర్ డా. సౌజన్య ,ఆర్డిటి ప్రతినిధి డా. దుర్గేష్, లీగల్ అడ్వైజర్ సంధ్యారాణి, రెడ్స్ భానుజా, హెడ్స్ రమేష్, సిబ్బంది వెంకటేష్, కిరణ్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**చౌడేపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 21 రిపబ్లిక్ న్యూస్**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న స్వచ్ఛ రథాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో లీలా మాధవి కోరారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన స్వచ్ఛరత కార్యక్రమాన్ని శనివారం ఎంపీడీవో లీలా మాధవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛ రథం వచ్చినప్పుడు చెత్తను ఇస్తే అంత తగ్గట్టుగా నిత్యావసర వస్తువులు అందిస్తామన్నారు.ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మస్తాన్, ఈఓఆర్డి మహేష్ మండలంలోని కార్యదర్శులు పాల్గొన్నారు.

# గుడిబండలో డిఎస్పి అవగాహన సదస్సు

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై హెచ్చరికలు

## రోడ్డు భద్రతపై ప్రజలకు చైతన్యం

## బాల్య వివాహం నిషేధంపై అవగాహన

**గుడిబండ,ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్):**
గుడిబండ మండలంలో పోలీస్ స్టేషన్‌లో పెనుగొండ డిఎస్పి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలు, ఎలిమెంట్ వాడకం, బాల్య వివాహం వంటి ప్రధాన అంశాలపై విస్తృతంగా చర్చించారు. డిఎస్పి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం అధికమని, చట్టపరమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వాడకం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. బాల్య వివాహం చట్టపరంగా నిషేధమని, ఇది పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పోలీసు అధికారులు పుస్తకాలు, పాంప్లెట్లు పంచి ప్రజల్లో చైతన్యం పెంచారు.ముగింపు: గుడిబండ మండలంలో జరిగిన ఈ అవగాహన సదస్సు ప్రజల్లో చైతన్యం పెంచి, సామాజిక బాధ్యతను గుర్తు చేసింది. పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మార్గదర్శకంగా నిలిచింది.

# వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వడ్డెర కుల బందువుల కొరకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహణ



**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజున నంద్యాల జిల్లా హెడక్వాటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వడ్డెర కులబందువుల సమస్యల పరిష్కారం కొరకు జిల్లాల వారీగా పర్యటన లో భాగంగా మన ఐకాన్ వడ్డె ఓబన్నఘఘేఘ సొంత జిల్లా అయినటువంటి నంద్యాల జిల్లా నుండి గ్రీవెన్స్ డే కార్యక్రమం మల్లె ఈశ్వర్ రావువడ్డెర సంక్షేమం & అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సమక్షంలో మీ కోసం-మీ ఈశ్వర్,కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కులభందులు తెలిపిన సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి, సమస్యలకు తగిన పరిష్కారం అందేలా చూస్తానానికి చైర్మన్ అన్నారు.ఈ కార్యక్రమం లో మంజుల సుబ్బారాయుడు,పీవీ సుబ్బయ్య,వడ్డె జనార్దన్, బాల నరసింహుడు, చల్లా మద్దిలేటినంద్యాల, బివిఎన్ రాజు, కేతన సురేష్ మరియు వడ్డెర కుల బంధువులు పాల్గొన్నారు

# అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చెయ్యాలి

## అక్రమ అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

## విద్యను అంగడి సరుకుల అమ్ముతున్న భాష్యం విద్యాసంస్థలు




**గుంతకల్ ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్)** గుంతకల్లు పట్టణంలోని భాష్యం విద్యాసంస్థల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ ఎన్ఎస్యుఐ నియోజకవర్గ అధ్యక్షులు అక్షయ్ యాదవ్ మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో కార్పొరేట్ శక్తులు విచ్చలవిడిగా అక్రమంగా ఉండొచ్చుగా అడ్మిషన్లు చేసుకుంటూ అదేవిధంగా కోర్సుల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తున్న చైతన్య నారాయణ భాష్యం లాంటి కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి అదేవిధంగా ఈ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేసుకుంటూ అడ్మిషన్లు రాబట్టుకుంటున్నారు ఈ విధంగా అడ్మిషన్లు రాబట్టుకుంటే ప్రభుత్వ విద్యా సంస్థలు మూతపడే అవకాశాలుంటాయి అడ్మిషన్లు చేసేది కాకుండా ఏదైతే వారి విద్యాసంస్థ ఉన్నటువంటి లోగోను పుస్తకాల్లో ముద్రించి పుస్తకాలను కూడా అమ్ముతున్నారు కాబట్టి వీటిని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఎన్ఎస్యుఐ గా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్ ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు గోపాల్ ధనుష్ భాస్కర్ ఎన్ఎస్యుఐ నాయకులు శ్రవంత్ యాదవ్ శ్రీనివాసులు రవి వంశీ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

# హాలహర్వి లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం




**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 21, (రిపబ్లిక్ న్యూస్):**గ్రామాలను అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేద్దామని ఎంపీడీవో పుల్లయ్య పేర్కొన్నారు.మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా గ్రామంలో ఈ కార్యక్రమం పై అధికారులు,ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ నిర్వహించి,విద్యార్థులను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారని ఇకపై ప్రతి నెలా మూడవ శనివారాన్ని స్వచ్ఛ దివస్ గా జరుపుకోవాలన్నారు.ప్రతి ఇంటి నుండి వంద శాతం చెత్త సేకరణ చేయాలన్నారు.దానిలో తడి చెత్త,పొడి చెత్త వేరే చేయాలని చెత్త కుప్పలు లేని సమాజం తయారు చేయడమే మన లక్ష్యంగా ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం మన బాధ్యత కావాలన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సందీప్,పంచాయతీ కార్యదర్శి సుజాత,ప్రధానోపాధ్యాయులు బందే నవాజ్,టిడిపి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న, టీడీపి నాయకులు ప్రభుదాసు,నాగరాజు,జగన్నాథ్ రెడ్డి,మణి కుమార్,ఎర్రం నాయుడు,ఆనందు,ఏసేపు,హరి,బుడ్డ రంగన్న,ప్రభాకర్,కాజా,ఉపాధ్యాయులు,తిమ్మప్ప,సచివాలయ సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు,ఆశ వర్కర్లు,పారిశుధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# డోర్ డెలివరీ ఎమ్మెల్సీ అనంతభాబు ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

### --అనంత బాబు భార్యను తక్షణమే అరెస్టు చేయాలి -సమతా సైనిక్ దళ్ రంగయ్య



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 21,((రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో సంచలనం రేపిన వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన కేసులో ఏ 2 ముద్దాయిగా అనంతబాబు భార్యను సిబిఐ చేర్చడం ఎన్నో రోజులుగా వ్యవస్థలను మేనేజ్ చేస్తూ బాధితులకు న్యాయం జరగకుండా సమయపాలన చేస్తున్న అనంతబాబు కుటుంబానికి సిబిఐ షాక్ ఇచ్చింది. ఎమ్మెల్సీ అనంత బాబు తో పాటు ఆయన భార్యను కూడా ఏ 2 ముద్దాయిగా చేర్చి చార్జిషీటును కోర్టులో దాఖలు చేసింది. దళితుల సామాజిక న్యాయం కోసం ఈ కేసును కూటమి ప్రభుత్వం ఛాలెంజ్గా తీసుకోవడం పట్ల దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఇప్పటికే అనంత బాబు భార్య పరారీలో ఉన్న ముందస్తు బెయిల్ కి అప్లై చేసుకున్న చట్టం నుండి తప్పించుకోలేరు అని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య హెచ్చరించారు. గతం వైసీపీ ప్రభుత్వం లో విజయవాడ కేంద్రం గా సుబ్రహ్మణ్యం కుటుంబం కి అండగా భారీ ఎత్తున ఉద్యమం నడిపిన సమతా సైనికులపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన సుబ్రహ్మణ్యం కుటుంబం కి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తూనే ఉన్నాం అని తెలిపారు.అనంతబాబు లాంటి రౌడీషీటర్లను వెంటబెట్టుకుని తిరిగి వైసీపీ అధినేత వై యస్ జగన్మోహన్ రెడ్డి గారు దళితులను అణిచివేయాలని చూస్తే దళితులే వైసీపీ పార్టీని ప్రతిపక్షం లేకుండా అనిచివేశారని ఇప్పటికైనా దళితులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ఎమ్మెల్సీ అనంతబాబును పార్టీ నుండి సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో ఇక వైసిపి పార్టీ రాష్ట్రంలో కనుమరుగైనట్టేనని సమతా సైనికులు రంగయ్య హెచ్చరించారు. సుబ్రహ్మణ్యం కుటుంబానికి కూటమి ప్రభుత్వంలో తప్పక న్యాయం జరుగుతుందని రంగయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమం లో సమతా సైనికులు పాల్గొన్నారు.

# వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు




**చిప్పగిరి, ఫిబ్రవరి, 21,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి నందు స్థానిక బలిజ సోదరులు శనివారం వైకుంఠం జ్యోతి వైకుంఠం శివప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, బలిజ సోదరులు మాట్లాడుతూ సమస్య మీది పరిష్కారం మాది అనే కార్యక్రమంలో చిప్పగిరి గ్రామంలో వెలిసిన గుండుమాంబ దేవాలయం దగ్గర సిసి రోడ్డు వేయుటకు ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతికి, వైకుంఠం శివప్రసాద్ రోడ్డు కొరకు అధికారులతో మాట్లాడి ఎంజిఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పది లక్షల రూపాయలు అనుమతి చేయించడం జరిగిందని, అందుకు ఈరోజు భూమి పూజ నిర్వహించామని మేము అడిగిన వెంటనే 10 లక్షల సిసి రోడ్డు అనుమతులు ఇచ్చిన వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, వైకుంఠం జ్యోతి దంపతులు ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తల కు అండగా ఉంటామని తెలిపారని చెప్పారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, దేవరగట్టు ఆలయ కమిటీ డైరెక్టర్ దేవక్క గారి జయన్న, సర్పంచ్ దాసరి గోవిందరాజులు, కరెంటు సత్యా, మాజీ ఎంపీటీసీ వైకుంఠం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కొండ కాయ పెద్దన్న, బిజెపి మండల కన్వీనర్ గోపాల్, జనార్దన్ స్వామి, బోగేస్ స్వామి, కాజీపురం ఓబయ్య, చిప్పగిరి రామకృష్ణ, కాంట్రాక్టర్ నేమకల్ సుంకన్న, కూటమి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే




**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 21,(రిపబ్లిక్ న్యూస్) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా “స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర (సాసా)” కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు.మొదటగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి, పరిశుభ్రత, పారిశుధ్య పరిస్థితులు, తాగునీటి సౌకర్యాలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో సమావేశమై, వారి పని విధానం, వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ, బార్‌కోడ్ విధానంలో వ్యర్థాల ట్రాకింగ్ అమలు, బయోమెడికల్ వ్యర్థాల వేరు చేయడం మరియు సక్రమ పారవేసే విధానాలు కచ్చితంగా పాటిస్తున్నారో లేదో పరిశీలించారు.అలాగే నూతనంగా ఏర్పాటుచేసిన ఆపరేషన్ థియేటర్లు మరియు పోస్ట్ ఆపరేటివ్ గదులను ప్రారంభించారు. ఆపరేషన్ సౌకర్యాలు, మెడిసిన్ రూమ్, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి మరియు శిశు సంరక్షణ వార్డులు, నిర్మాణంలో ఉన్న ఆయుర్వేద కేంద్రాన్ని పరిశీలించారు.తదుపరి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ( హెచ్ డి సి) సభ్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ఆసుపత్రి మౌలిక సదుపాయాలు, కాంపౌండ్ వాల్ నిర్మాణం మరియు ఇతర అభివృద్ధి అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, హెచ్‌డీసీ సభ్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, సిబ్బంది, మున్సిపల్ కమిషనర్, పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### 2026-2027 రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు

# కనీసం 10% నిధులు కేటాయించాలి

## ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం డిమాండ్




**కర్నూలు ప్రతినిధి, ఫిబ్రవరి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఏపీ రైతు సంఘం కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీ ముందుధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి అధ్యక్షులుగా కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు వహించరు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం కర్నూలు సిపిఐ పార్టీ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు సయ్యావుల కేశవ్ ఫిబ్రవరి 14న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ రైతాంగాన్ని, ముఖ్యంగా గౌలు రైతులను తీవ్ర నిరాశకు గురిచేసిందిఅని మొత్తం రూ. 3,33 లక్షల కోట్ల బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి కేవలం 4.31% మాత్రమే కేటాయించడం గ్రామీనుల అర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఉందిఅని ఈ నేపథ్యంలో ప్రస్తుత బడ్జెట్లోని లోపాలు ఉన్నవి అని.
అన్నదాత సుఖీభవ పదకానికి గతంలో రూ.9,400 కోట్లు ఉండగా, ప్రస్తుతం రూ.6,600కొట్లకు తగ్గించారుఅనికౌలు రైతుల విస్మరణ రాష్ట్రంలో మెజారిటీ భూములు సాగు చేస్తున్న కోలు రైతులు ప్రస్తావనే ఈ బడ్జెట్‌లేకపోవడం గమనార్హంనామమాత్రపు కేటాయింపులు వడ్డీ రాయితీకి రూ. 2,000 కోట్లు అవసరమైతే కేవలం రూవ 250 కోట్లు, ధరల స్థిరీకరణ నిధికి రూ.3,000 కోట్లు అవసరమైతే కేవలం రూ.500 కోట్లు మాత్రమే కేటాయించారఅనిరక్షణ కవచం లేని: ఉచిత పంటల బీమాను ఎత్తివేయడం, ప్రకృతి విపత్తుల సహాయ నిధికి నిధులు సున్నాగా ఉండటంవల్ల రైతులు అభద్రతకు గురవుతున్నారు.అనుబంధ రంగాల నిర్లక్ష్యంవల్ల పశుసంవర్ధక, మత్స్య, ఆక్వా, సెరికల్చర్ వంటి ఉపాధినిచ్చే రంగాలను ఆశించిన ప్రాధాన్యత లభించలేదు.అని
రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలకు కనీసం 10% నిరులను కేటాయించాలి. అని అలాగే గత మరియు ప్రస్తుత సంవత్సర బకాయిల కింద సుమారు రూవ 27,500 కోట్లు తక్షణమే విడుదల చేయాలిఅనిభూమి లేని కౌలు రైతులకు రావాల్సిన సుమారు రూ.3,500 కోట్ల బకాయిలను వెంటనే వారి ఖాతాల్లో జమ జమ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బి రాముడు పుల్లన్న రవియా ప్రసాదు ఇబ్రహీం నాగరాజు డప్పు మాణిక్యం మునెమ్మ రాములమ్మ మొదలగువారు పాల్గొన్నారు

# రాఘవుడి సేవలో ప్రముఖులు



**మంత్రాలయం, ఫిబ్రవరి, 21,(రిపబ్లిక్ న్యూస్):** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన తుంగభద్ర నది తీరాన వెలసిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ వేరువేరు సమయాలలో దర్శించుకున్నారు. వారికి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఆర్వో ఐపీ నరసింహమూర్తి ఘన స్వాగతం పలికారు.శనివారం వారు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ దేవిని అనంతరం గురు రాయల మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వారి వెంట తెలుగుదేశం టౌన్ అధ్యక్షులు వరదరాజు, కౌతాళం సురేష్ నాయుడు, మంచాల సొసైటీ డైరెక్టర్ లు చాపల నాగేశ్, లక్ష్మయ్య,డిసి తిమ్మప్ప, కోసిగి మండల అధ్యక్షులు పల్లెపాడు రామ్రెడ్డి, తిమ్మప్ప, తిమ్మాపురం కేశన్న, నరసింహ తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రగతిశీల మహిళా సంఘం నూతన జిల్లా కమిటీ ఎన్నిక

### రాష్ట్ర అధ్యక్షురాలు యం. లక్ష్మీ




**అనంతపురం ప్రతినిధి, ఫిబ్రవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):** ప్రగతిశీల మహిళా సంఘం అనంతపురం జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు యం. లక్ష్మీ పేర్కొన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని రాజీవ్ కాలనీ పంచాయతీ రామయ్య కాలనీలో శనివారం ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు) జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బి.వరలక్ష్మి, కుళ్లాయమ్మ, శ్యామల తదితరులు అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు యం. లక్ష్మీ హాజరయ్యారు.

**ప్రజాస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలి**

ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళలకు సమాజంలో ఎక్కడ కూడా రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల జీవనోపాధిపై, జీవితాలపై దెబ్బతీసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. మహిళలకు ఉపాధి లేని, విలువ లేని హింసించే వ్యవస్థగా మారిన ఈ ప్రజాస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. జనరల్ బాడీ లో 15 మందితో కమిటీ నిర్ణయించింది.14 మందిని ఎంపిక చేసి, ఒకరిని కో ఆప్షన్ కోసం ఖాళీగా ఉంచామన్నారు. పి ఓ డబ్ల్యు అనంతపురం జిల్లా కన్వీనర్ గా బి. వరలక్ష్మి, కో కన్వీనర్లుగా కామ్రేడ్ శ్యామల, కుల్లాయమ్మ, జి. వరలక్ష్మి లను ఎన్నుకున్నారు.అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం అధ్యక్షులు యం. లక్ష్మి చేయడం జరిగింది.

**లైంగిక నేరాలకు పాల్పడిన వారి పై విచారణ చేపట్టాలి**

జనరల్ బాడీ తీర్మానాలు : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం యధావిధిగా కొనసాగించాలి. మహిళా చట్టాలను పట్టిష్టంగా అమలు చేయాలి. లైంగిక నేరాలకు పాల్పడిన రాజకీయ నాయకులపై విచారణ చేపట్టాలి. లేబర్ కోట్లను రద్దుచేసి కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలి. మహిళలపై హింసను పెంచే మద్యం, డ్రగ్స్, అశ్లీల వెబ్ సైట్లను నిషేధించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో తొలిశమ్మ, విజయమ్మ, శోభ, నాగలక్ష్మి, దస్తగిరమ్మ, శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లా నుండి నాలుగు ప్రాజెక్టులు ఎంపిక

## - అభినందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21( రిపబ్లిక్ న్యూస్)**
జనవరి 7 నుండి 9 వరకు మూడు రోజులపాటు కామారెడ్డి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా విద్యార్థులు ప్రతిభను చాటారు. సీనియర్ విభాగంలో పాల్గొన్న నాలుగు ప్రాజెక్టులను జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు రాష్ట్రం నుండి జాతీయస్థాయికి 21 ప్రాజెక్టులు ఎంపిక చేయగా అత్యధికంగా మెదక్ జిల్లా నుండి నాలుగు ప్రాజెక్టులు ఎంపిక , ఎంపికైన విద్యార్థులను గైడ్ టీచర్ లను కలెక్టర్ రాహుల్ రాజ్ మరియు అదనపు కలెక్టర్ నగేష్ గార్లు అభినందించారుద

**ఎంపికైన ప్రాజెక్టుల వివరాలు**

1. బి.మహతి గీతా హైస్కూల్ తూప్రాన్ వ్యర్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్ లకు ప్రత్యామ్నాయం అనే అంశం 2. అక్షయ్ సిద్ధార్థ రూరల్ హై స్కూల్ మాచవరం ఎమర్జింగ్ టెక్నాలజీ అనే అంశం 3.వా. గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చికోడ్ లింగాయపల్లి నీటి సంరక్షణ మరియు నిర్వహణ అంశం 4. ఆఫీ ఫా సరస్వతీ కాన్వెంట్ హై స్కూల్ మెదక్ వినోద భరిత గణితం . జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులు ఇదే స్ఫూర్తి తో జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాణించి జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు వీరితో పాటు సౌత్ ఇండియా సైన్స్ ఎగ్జిబిషన్ లో టీచర్ విభాగంలో ప్రథమ స్థానం పొందిన జెడుపిహెచ్ఎస్ కొడుపాక ఉపాధ్యాయుడు వెంకట రమణ ను కూడా అభినందించారు ఈకార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి ఏ ఎస్ ఓ నవీన్ మరియు గైడ్ టీచర్ లు పాల్గొన్నారు

# జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ డి ఎం ఎ సి ఏర్పాటుకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



**మెదక్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21( రిపబ్లిక్ న్యూస్)**
జిల్లాలోని మీడియా ప్రతినిధులకు 2026–28 సంవత్సరాలకు కొత్త అక్రిడిటేషన్ ల జారీ కొరకు నూతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ డి ఎం ఎ సి ఏర్పాటుకు చర్యలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ డి ఎం మే సి లో సభ్యత్వం పొందేందుకు జి.ఓ. 252 ప్రకారం జిల్లాలోని మీడియా అసోసియేషన్లు, సంఘాలు తమ ప్రతినిధి పేరును లెటర్ ప్యాడ్ పై రాసి ఫిబ్రవరి 23 వ తేదీ ఉదయం 11 గంటల లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

1. బిగ్ తెలుగు డైలీ నుండి ఒక ప్రతినిధి.
2. ఉర్దూ డైలీ నుండి ఒక ప్రతినిధి
3. మీడియం డైలీ నుండి ఒక ప్రతినిధి
4. స్మాల్ డైలీ నుండి ఒక ప్రతినిధి
5. ఎలక్ట్రానిక్ మీడియా నుండి ఒక ప్రతినిధి
6. వీడియో జర్నలిస్ట్ నుండి ఒక ప్రతినిధి
7. ఫోటో జర్నలిస్ట్ నుండి ఒక ప్రతినిధి.

పై సూచించిన ప్రతినిధులు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 252 లోని రూల్ 3, సబ్ రూల్ 1(సి) ప్రకారం ఫుల్ టైం జర్నలిస్ట్ అయి ఉండాలి.
అదే విధంగా బిగ్ డైలీ ప్రతినిధి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధికి 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి, మిగిలిన ప్రతినిధులకు కనీసం 5 సంవత్సరాల మీడియా రంగంలో అనుభవం కలిగి ఉండాలి. నిబంధనల ప్రకారం జిల్లాలోని అసోసియేషన్ లు, సంఘాలు తమ ప్రతినిధుల పేర్లను ఫిబ్రవరి, 23 ఉదయం 11 గంటల లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి, మెదక్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.
గడువు తర్వాత వచ్చిన ఎలాంటి ప్రతిపాదనలు ఎట్టిపరిస్థితుల్లోనూ స్వీకరించబడవని తెలియజేశారు.

# ఆందోల్ నియోజకవర్గం లో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమలు ఏర్పాటు కు కృషి.

**ఆందోల్ విద్య, వైద్య రంగాల హబ్ గా గుర్తింపు .**

**సింగూర్ ప్రాజెక్టు ద్వారా ఆందోల్ నియోజకవర్గానికి మరో లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషి .**

**ఆర్ ఆర్ డి డిస్టలరీ ప్రారంభోత్సవం లో మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి**







**ఆందోల్ ప్రతినిధి ఫిబ్రవరి 21( రిపబ్లిక్ న్యూస్ )**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం లోని పోసానిపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ డి డిస్టలరీ ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ఆందోల్ నియోజక వర్గాన్ని ఎడ్యుకేషనల్, హెల్త్ హబ్ గా తీర్చిదిద్దామన్నారు. సింగూర్ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలో 40 వేల ఎకరాల ఆయకట్టకు సాగునీరు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో మరో లక్ష ఎకరాల ఆయకట్టకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. అలాగే, నిరుద్యోగులకు, మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్ ఆర్ డి డిస్టలరీ ని ఏర్పాటుచేసిన యాజమాన్యాన్ని అభినందించారు. పరిశ్రమలోని అన్ని విభాగాలను పరిశీలించారు . పరిసర ప్రాంతాలలో ఉన్న వారికి ఈ పరిశ్రమలో ఉపాధి కల్పించడాన్ని మంత్రి స్వాగతించారు. ఈ పరిశ్రమ మరింత విస్తరించి రానున్న రోజుల్లో మరో 500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహద పడాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు. నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఆర్.ఆర్.డి డిస్టలరీ ఎండి కొండల నిపుణ్ రెడ్డి, కంపెనీ డైరెక్టర్ త్రిష, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, బండ అభిలాష్ రెడ్డి తీగల నర్సిరెడ్డి సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ కి చెందిన పలువురుల కార్పొరేటర్లులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా పరీక్షలు కొనసాగించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






**మెదక్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 ( రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షలు పకడ్బందీ ప్రణాళికతో నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించే చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..స్టోరేజ్ పాయింట్ నుండి పరీక్ష కేంద్రానికి ప్రశ్న పత్రాలు తీసుకుపోయే సమయంలో జాగ్రత్తలు వహించి పరీక్ష కేంద్రానికి చేరవేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ సమయంలో ప్రతి విద్యార్థిని తనిఖీ నిర్వహించిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి పంపించాలని తెలిపారు. ప్రతి పరీక్ష పరీక్షకు సమయం ఎక్కువగా ఉన్నందున మరుసటి రోజు వచ్చే పరీక్షకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, పరీక్షల విభాగం అధికారి కరుణాకర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి, మండల విద్యాధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి సహాయం

## ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్.ఎస్. నిర్మలమురళి



**అనంతపురం సంక్షేమం, ఫిబ్రవరి 21,( రిపబ్లిక్ న్యూస్ ):**
పేద కుటుంబానికి ట్రస్ట్ సభ్యుల సహకారంతో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్.ఎస్. నిర్మలమురళి చేతులమీదుగా నిత్యవసర సరుకులు సహాయం అందించారు. బళ్లారి ప్రాంతానికి చెందిన శర్మస్ వలి భార్య యాస్మిన్ దంపతులు వీరు అనంతపురంలోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రెండు నెలలుగా చికిత్స పొందుతూ డిశ్చార్జ్ అయ్యారు. వీరికి 8 నెలల చిన్నారి ఉంది. కూలీ పనులు కూడా చేసుకోలేని పరిస్థితిలో ఈ కుటుంబం ఉంది. శర్మస్ వలికి కుడికాలు లేదు, అనారోగ్యం కారణంగా ఎడమ కాలికి ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వీరి పరిస్థితిని గమనించి నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో శనివారం ఆదర్శనగర్ లోని పుట్టినిల్లు ఆశ్రమంలో 34 రకాల నిత్యవసర వస్తువులతో పాటు ఒక బియ్యం ప్యాకెట్ అలాగే రూ.1000 నగదును నిర్మలమురళి అందించారు. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఎన్నో పేద కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటారని, వీలున్న ప్రతి ఒక్కరూ అవసరంలోనూ ఆపదలో ఉన్న పేదలకు సహాయం చేయాలన్నారు. మనం చేసే సహాయం పేదవారికి ఏదో ఒక రూపంలో ఉపయోగపడినప్పుడే మన జీవితానికి సార్థకత ఉంటుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. దేవుడి దయతో మరింత మంది పేదలకు సహాయం చేయటానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుభద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పెనుగొండలో సహకార సంఘం ఉద్యోగుల నిరవధిక సమ్మె కొనసాగింపు

**ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం ప్రభుత్వ బాధ్యత - హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ మద్దతు బహుజన చైతన్య వేదిక ఖండన**





**పెనుగొండ, ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్):**
శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండలో వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత సంవత్సరం డిసెంబర్ 6 నుండి నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ సమ్మెకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదికగా మద్దతు ఇస్తోంది. శనివారం పెనుగొండ వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో జరిగిన నిరసన కార్యక్రమానికి జేఏసీ ఆహ్వానం మేరకు హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ బహుజన చైతన్య వేదిక తరఫున హాజరై ఉద్యోగుల పోరాటానికి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం చేయడం భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని స్పష్టం చేశారు.రైతులకు రుణాలు, విత్తనాలు, ఎరువులు అందించడంలో సహకార సంఘం ఉద్యోగుల పాత్ర మరువలేనిదని గుర్తుచేస్తూ, వారి డిమాండ్లు నెరవేరేంత వరకు బహుజన చైతన్య వేదిక అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలహారం వేసి వినతిపత్రం సమర్పించారు.ఈ నిరసన కార్యక్రమంలో సహకార సంఘం గౌరవాధ్యక్షులు జివిల్ నరసింహులు, జిల్లా అధ్యక్షులు ఎస్. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి జె. హరికృష్ణ, చైతన్య వేదిక గౌరవ సలహాదారులు నరసింలు, రాయలసీమ కోఆర్డినేటర్ చల్లపల్లి ఈశ్వర్, కోశాధికారి రాంపురం రామాంజనేయులు, రాష్ట్ర మైనార్టీ వింగ్ ఆంద్రూస్, పెనుగొండ నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు గోవిందప్ప, సోషల్ మీడియా ఇన్ఛార్జ్ రాజశేఖర్, ఉపాధ్యక్షులు వి. హనుమంత్ రెడ్డి, జిల్లా కన్వీనర్ బి. ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంచార్జి రాఘవేంద్రరెడ్డి జన్మదిన వేడుకలు



**మంత్రాలయం, ఫిబ్రవరి, 21,(రిపబ్లిక్ న్యూస్):**
నియోజకవర్గంలో మార్మోగిన టీడీపీ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు మంత్రాలయం నియోజకవర్గం అంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. మన ప్రియతమ టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు మంత్రాలయం మండల కేంద్రంలోని రాఘవేంద్ర సర్కిల్లో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, యువ నాయకులు రాకేష్ రెడ్డి, రాజారెడ్డి లో పాల్గొని, రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి అభిమానుల మధ్యలో ఘనంగా జరుపుకున్నారు. నాలుగు మండలాల్లో అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి.కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా అన్నదాన కార్యక్రమాలు, పేదలకు సహాయ కార్యక్రమాలు, పలు సేవా కార్యక్రమాలు చేపట్టి నాయకుడిపై తమ అభిమానాన్ని కార్యరూపంలో చూపించారు.ప్రతి మండలంలో కార్యకర్తల ఉత్సాహం, ఐక్యత ప్రత్యేకంగా కనిపించగా,"మన నాయకుడు మన గర్వం" అనే నినాదాలతో నియోజకవర్గం మార్మోగింది.జన్మదినాన్ని సేవా దినోత్సవంగా మార్చిన ఈ వేడుకలు నాయకుడిపై ఉన్న విశ్వాసానికి, కార్యకర్తల అంకితభావానికి ప్రతీకగా నిలిచాయి. అలాగే శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు వరదరాజులు, అశోక్ రెడ్డి, డిసి తిమ్మప్ప, డైరెక్టర్లు చాపల నాగేష్, లక్ష్మయ్య, ఎంపిటిసి నక్కి వెంకటేష్, చావిడి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, ఎంపిటిసి రాగన్న, గోపాల్ వీరారెడ్డి నరసింహులు మల్లికార్జున, రాజన్న శివ ఇర్మియ పేతురు, నరసింహులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








# సుల్తాన్పూర్ జేఎన్టీయూలో రక్తదాన శిబిరం



**చౌటకూర్ మండలం ప్రతినిధి ఫిబ్రవరి 21( రిపబ్లిక్ న్యూస్)**చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సంగారెడ్డి సౌజన్యంతో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు విద్యార్థులు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారుశ్రీ సమాజ సేవ చేసేందుకు నిబద్ధత బాధ్యతాయత దృకంపాన్ని కలిగి ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథరాజు అన్నారు రక్తదానంలో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు స్వచ్ఛందంగా సేవ చేసేందుకు ముందుకు రావాలని సూచించారు కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త అసోసియేషట్ ప్రొఫెసర్ రజనేష్ ఎన్ఎస్ఎస్ వాలంటర్లు తదితరులు పాల్గొన్నారు

# జగన్‌కు ఎక్కడ మంచి పేరొస్తుందనే ఆ ప్రాజెక్టును పూర్తి చేయలేదా..

**పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి**

**- రాయలసీమకు చంద్రబాబు తీరని ద్రోహం.. గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**- రాయలసీమకు న్యాయం జరిగేంతవరకు పోరాటం..**

**- చంద్రబాబు మోసపూరిత నైజాన్ని ఎండగట్టుతాం.. ఆకే పాటి అమర్ నాథ్ రెడ్డి**

**- రాయలసీమకు చంద్రబాబు చేస్తున్న కుట్రలనూ ప్రతి గడప గడపకూ వివరించే కార్యక్రమం చేపడతాం.. నిస్సార్ అహ్మద్**

**- చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3వ బడ్జెట్ లో కూడా అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటే.. సురేష్ బాబు, రమేష్ రెడ్డి**



**ఏపీ బ్యూరో, ఫిబ్రవరి 21 - (రిపబ్లిక్ న్యూస్) -**
మదనపల్లి :- శ్రీ శైలం జలాశయం నుండి రాయలసీమకు అందాల్సిన కృష్ణ జలాలు తెలంగాణకు తరలిపోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుసరిస్తున్న విధి విధానాలను వ్యతిరేకిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి సమావేశం జరిగింది. చంద్రబాబు తన స్వార్థ రాజకీయాల కోసం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను నిలిపివేయడంతో రైతులు ఆగ్రహంతో ఉన్నారని వైయస్‌ఆర్‌సీపీ నేతలు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయించే దిశగా వైయస్‌ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన పోరాట కార్యక్రమాలపై శనివారం రాయచోటిలోని వైయస్‌ఆర్‌సీపీ పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతల కలయికతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి, నిస్సార్ అహ్మద్, కడప మేయర్ సురేష్ బాబు, రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో పలువురు పార్టీ నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాయలసీమకు న్యాయం జరిగే వరకు వైయస్‌ఆర్‌సీపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగం పట్ల చంద్రబాబు నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా విమర్శించారు. రాయలసీమతో పాటు నెల్లూరు జిల్లాలకు పోతిరెడ్డిపాడు ప్రాణవాయువు లాంటిదని, ఈ ప్రాజెక్టును నిర్వీర్యం చేయడం ద్వారా మొత్తం రాష్ట్రానికే అన్యాయం జరుగుతుందని అన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేయకపోతే రాబోయే రోజుల్లో మరింత ఉద్ధృతంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఎక్కడ మంచి పేరు వస్తుందేమోనని కూటమి నేతలు భావించి ఆ ప్రాజెక్టును పూర్తి చేయలేదని స్వప్రయోజనాల కోసం చంద్రబాబు సీమ ప్రజల గొంతు కోస్తున్నారని ద్వారకానాథ్ రెడ్డి విమర్శించారు. కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం జీవనాడి వంటి ప్రాజెక్టు అని ద్వారకానాథ్ రెడ్డి అన్నారు. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని రైతులకు అతిపెద్ద కష్టం రాబోతుందని ముందుగానే జోష్యం చెప్పారు. సీఎం చంద్రబాబుకు సాగునీరంటే పట్టింపు లేదని, వ్యవసాయమంటేనే దండగ అన్న చంద్రబాబు అదే ధోరణిలో ఉన్నారన్నారు. స్వప్రయోజనాలు తప్ప ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై మాట్లాడలేని ఉప ముఖ్యమంత్రిగా మనకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చంద్రబాబు కుమ్మక్కై ప్రాజెక్టును ఆపేయడం దారుణమన్నారు. బాబు స్వప్రయోజనాల కోసం సీమ ప్రజల గొంతు నులమడం అన్యాయమన్నారు. రాయలసీమకు చంద్రబాబు తీరని ద్రోహం చేస్తున్నారని వైయస్‌ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చంద్రబాబు చేతులు కలిపి రాష్ట్రానికి, రాయలసీమకు మరణశాసనం రాశారని శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు.



తన స్వార్థం కోసం, లాలూచీపడి రాయలసీమ ప్రాంతానికి వెన్నుపోటు పొడిచారన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో రహస్య ఒప్పందం కుదుర్చుకుని రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ ను ఆపేశారని, ఈ విషయాన్ని స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నే ఆ రాష్ట్ర అసెంబ్లీలో స్వయంగా వెల్లడించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి తన సొంత రాష్ట్రాన్ని ఈ రకంగా తాకట్టు పెట్టడం, రాష్ట్ర ప్రయోజాలను ఈ రకంగా తన స్వార్థంకోసం అమ్ముకోవడం బహుశా దేశ చరిత్రలో ఎక్కడా చూసి ఉండరన్నారు. చంద్రబాబు వల్లే ఆరోజు రాష్ట్రానికి ఆల్మట్టి రూపంలో ఒక శాపం వచ్చిందని, కేంద్రం కట్టాల్సిన పోలవరం ప్రాజెక్ట్ ను కాంట్రాక్టర్ల కోసం దోచుకోవడం కోసం, కమీషన్ల కోసం ప్రత్యేక హోదాను తాకట్టుపెట్టి తన చేతిలోకి తీసుకున్నాడని, ఇవాళ రాయలసీమ లిఫ్ట్ ను కూడా తన స్వార్థంకోసం ఆపేశాడన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా ఇలా రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీస్తూనే ఉన్నాడని శ్రీకాంత్ రెడ్డి దుయ్యబట్టారు. శ్రీశైలం నుంచి రాయలసీమకు, నెల్లూరు జిల్లాకు, ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని వెలిగొండ కు చెన్నై తాగునీటి అవసరాలకు నీళ్లు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ 854 అడుగులవరకు ఏర్పాటు చేశారని 881 కన్నా ఎక్కువ ఎత్తులో నీరు ఉంటేనే పోతిరెడ్డి పాడు నుంచి పూర్తిస్థాయిలో నీళ్లు వస్తాయన్నారు. 841 అడుగులు ఉంటే కేవలం 2వేల క్యూసెక్కులు మాత్రమే నీళ్లు తీసుకునే వీలుందని 854 అడుగులు ఉంటే 7వేల క్యూసెక్కులు, వీలుంటుందన్నారు. మరో వైపు తెలంగాణ రాష్ట్రం 787 అడుగుల నుంచే విద్యుత్ ఉత్పత్తిద్వారా నీటిని కిందకు వదిలేస్తోందని, అంతేకాక శ్రీశైలం నుంచి 800 అడుగులనుంచే నీళ్లు ఎత్తిపోసేందుకు తెలంగాణ రాష్ట్రం పలు ప్రాజెక్టులు చేపట్టిందన్నారు. పాలమూరు రంగారెడ్డి సహా డిండి, కల్వకుర్తి, ఎస్ఎల్ బీసీ ద్వారా ప్రాజెక్టుల ద్వారా పెద్ద ఎత్తున నీటిని తీసుకెళ్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు అధికారంలో ఉన్న చంద్రబాబు నోరు మెదపలేదన్నారు. ఓటుకు నోటు కేసులో పూర్తిగా ఇరుక్కుపోయి, హైదరాబాద్ మీద పదేళ్లపాటు మనకు అధికారం ఉన్నా సరే పారిపోయి వచ్చి, ఇక్కడ కరకట్టలో దాక్కున్నాడని శ్రీకాంత్ రెడ్డి ఎద్దేవ చేశారు. రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగించే తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నం చేయలేదన్నారు. దీనివల్ల రాయలసీమ ప్రాంతానికి తాగునీటికి, సాగునీటికి తీవ్ర కొరతను దృష్టిలో ఉంచుకుని వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను, రాయలసీమ ప్రయోజనాలను కాపాడేందుకు వ్యూహాత్మకంగా, విప్లవాత్మకం గా నిర్ణయం తీసుకుని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును మొదలు పెట్టారన్నారు. శ్రీశైలంలో 800 అడుగుల నుంచే రోజుకు 3 టీఎంసీల నీటిని తీసుకునేందుకు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను జోరుగా ముందుకు తీసుకెళ్లారన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ఎక్కడ మంచి పేరొస్తుందని గత ప్రభుత్వంలో చంద్రబాబు తెలంగాణలో ఉన్న తన టీడీపీ కార్యకర్తల ద్వారా కేసులు వేయించి అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు. అయినా సరే రాయలసీమ తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టును ముందుకు కొనసాగిందని ప్రభుత్వం మారిన తర్వాత ఈ ప్రాజెక్టు పూర్తిగా పడకేసిందన్నారు. రాష్ట్రానికి, రాయలసీమ ప్రాంతానికి చంద్రబాబు చేసిన దుర్మార్గాన్ని ఖండిస్తున్నా మన్నారు. ఇంతటి అన్యాయం చేసిన చంద్రబాబును ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరన్నారు.











**ఎన్నికల హామీలను నెరవేర్చడం లేదు..**

రాష్ట్రంలో ఏ మాత్రం సంక్షేమ పథకాలు అందివ్వడం లేదన్నారు. పసిపిల్లలపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధికి బడ్జెట్ లో నిధులు కేటాయించడం లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను, అక్రమాలను ప్రశ్నించిన వారిపైనే అక్రమ కేసులు పెట్టుచున్నారన్నారు.

**స్వార్థ రాజకీయాల కోసం దేవుణ్ణీ చంద్రబాబు వదలడం లేదు..**

స్వార్థ రాజకీయాల కోసం దేవుణ్ణీ చంద్రబాబు వదలడం లేదన్నారు. వైయస్‌ఆర్‌సీపీ హయాంలో లడ్డూలో కల్తీ జరిగిందని దుష్ప్రచారం చేసి వాళ్లే అభాసుపాలయ్యారన్నారు. 2014-2019 కాలంలోనే లడ్డూ లో కల్తీ జరిగినట్లుగా ఆధారాలు బయట పడుతున్నాయన్నారు.

మార్చి 1న రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై కడపలో గ్రేటర్ రాయలసీమ స్థాయి సమావేశం..

మార్చి 1న కడపలో గ్రేటర్ రాయలసీమ స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతోందన్నారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ పై రైతులు, ప్రజలకు అవగాహన కల్పన,రాయలసీమ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొనడానికి ఉద్యమ కార్యాచరణ, పోరాట స్ఫూర్తిపై చర్చించడం జరుగుతుందన్నారు. రాయలసీమ ప్రాంతంలోని రైతులు, ప్రజలు, మేధావులు, యువత, విద్యార్థులు , ప్రజా సంఘాలు, పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలు పాల్గొనాలని గడికోట శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో వైద్య విద్యలో నూతన ఒరవడి

**కర్నూల్ మెడికల్ కాలేజీలో ఈ డి ఎం ఈ డి ఏఐ ఆవిష్కరణ విద్యార్థులకు అధునాతన ఏఐ అభ్యాస సదుపాయాలు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 21)**
ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో వైద్య విద్యలో కూడా ఏఐ ఆధారిత కాంపిటెన్సీ బేస్డ్ మెడికల్ ఎడ్యుకేషన్ అవసరం పెరుగుతోందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. కే. చిట్టి నరసమ్మ తెలిపారు.
ఇదే కాలేజీలో చదువుకున్న మెడికల్ విద్యార్థి డా.




చంద్రశేఖర్ బొందుగుల రూపొందించిన ఈ డి ఎం ఈ డి ఏఐ అనే ఏఐ ఆధారిత అభ్యాస మౌలిక సదుపాయం వైద్య విద్యార్థులకు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల అన్ని రకాల అసెస్‌మెంట్లు సులభతరం అవుతాయని, విద్యార్థుల నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈడీఎంఈడి ఏఐ రూపకర్త డా. చంద్రశేఖర్ బొందుగుల లైవ్ డెమో నిర్వహించి, యాప్‌ను ఎలా ఉపయోగించాలో వివరించారు. అమెరికాలో వైద్య ఆరోగ్య రంగంలో 25 సంవత్సరాల అనుభవం కలిగిన తాను, ఈ డి ఎం ఈ డి ఏఐ సహకారంతో వైద్య విద్యార్థులకు అత్యున్నత నాణ్యత కలిగిన ఏఐ ఆధారిత అభ్యాస వేదికను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.
నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిర్దేశించిన కాంపిటెన్సీ బేస్డ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం నైపుణ్యాల ట్రాకింగ్, కంటిన్యూయస్ అసెస్‌మెంట్, డిజిటల్ లెర్నింగ్ తప్పనిసరి అని ఆయన సూచించారు. ప్రస్తుతం తాను అమెరికాలో గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ కమిటీ చైర్మన్‌గా పనిచేస్తున్నానని, దేశానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ఏఐ యాప్‌ను రూపొందించినట్లు వెల్లడించారు.
భవిష్యత్తుకు సిద్ధమైన ప్రతిభావంతమైన వైద్యులను భారతదేశం అందించేందుకు ఈ డి ఎం ఈ డి ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం తమ పూర్వ విద్యార్థి డా. బొందుగుల చంద్రశేఖర్‌ను కాలేజీ వర్గాలు ఘనంగా సన్మానించాయి.
ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు డా. శ్రీరాములు, డా. విజయ్ ఆనంద్ బాబు, డా. సిందియా శుభప్రద, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. లక్ష్మి, డా. విజయశంకర్, డా. విద్యాసాగర్ తదితర విభాగాధిపతులు, అసోసియేట్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అఖిల్ ఉప్పల పాల్గొన్నారు.

## శాయి స్పోర్ట్స్ హాస్టల్‌కు వెంటనే అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేయాలి

**కర్నూలులో క్రీడా సంఘాల నిరసన హాస్టల్ తరలింపుపై ఆరోపణలు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 21)**
కర్నూలు అవుట్‌డోర్ స్టేడియం ఎదుట శనివారం క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. కర్నూలులోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయి) స్పోర్ట్స్ హాస్టల్‌కు తక్షణమే అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా క్రీడా సంఘాల జేఏసీ నాయకుడు నాగరత్నమయ్య, జిల్లా ఒలింపిక్స్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్ కుమార్, బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు సురేష్ గౌడ్, జిల్లా ప్రైవేట్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు చిన్న సుంకన్న, జిల్లా టైక్వాండో సంఘం కార్యదర్శి సతీష్ మాట్లాడారు. శాయి స్పోర్ట్స్ హాస్టల్‌ను తిరుపతికి తరలించే కుట్రలో భాగంగానే ఇప్పటివరకు అడ్మిషన్ నోటిఫికేషన్ ప్రకటించలేదని వారు ఆరోపించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన కోచ్‌లు సెంటర్ ఇన్‌చార్జ్‌లుగా ఉండి హాస్టల్‌ను తరలించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా స్పోర్ట్స్ అథారిటీ అధికారులు స్పందించి అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజు, భరత్, చరణ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక శబ్దం చేసే బైక్ సైలెన్సర్లు, ఆటో హారన్‌లను రోడ్ రోలర్‌తో ధ్వంసం

**కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్**

**100 బైక్ సైలెన్సర్లు, 500 ఆటో హారన్‌లు ధ్వంసం**

**స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సీజ్ చేసిన ట్రాఫిక్ పోలీసులు**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 21)**
కర్నూలు పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయం వద్ద కొండారెడ్డి బురుజు సమీపంలో అధిక శబ్దం కలిగించే 100 బైక్ సైలెన్సర్లు, 500 ఆటో హారన్‌లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ రోడ్ రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేయించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎస్పీ కర్నూలు నగరంలో కొంతమంది యువకులు తమ ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దం వచ్చే విధంగా మాడిఫైడ్ సైలెన్సర్లు అమర్చుకుని డ్రైవింగ్ చేస్తున్నారని తెలిపారు. దీనిపై నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 100 బైక్ సైలెన్సర్లు, 500 ఆటో హారన్‌లు సీజ్ చేసినట్లు చెప్పారు. అనంతరం వాటిని రోడ్ రోలర్‌తో ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. రాత్రి వేళల్లో అధిక శబ్దంతో సౌండ్ పొల్యూషన్ జరుగుతోందని ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో కర్నూలు సబ్ డివిజన్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు, యువతలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.
ఎవరైనా మోడిఫైడ్ సైలెన్సర్లు, అనుమతి లేని హారన్‌లు



వాహనాలకు అమర్చితే జరిమానాలతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ వెహికల్స్ చట్టం ప్రకారం అనధికార మార్పులు చేసిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అధిక శబ్దం వల్ల ప్రజలకు అసౌకర్యం కలగడంతో పాటు వృద్ధులు, చిన్నారులు, రోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు వ్యక్తిగత భద్రత పాటిస్తూ రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కర్నూలు పట్టణంలో సామాజిక బాధ్యత కలిగిన పబ్లిక్, ప్రైవేట్ సంస్థలు ట్రాఫిక్ పోలీసులకు సహకారం అందిస్తున్నాయని తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు దాతలు సహకారం అందించారని చెప్పారు.



ఈ క్రమంలో ట్రాఫిక్ పోలీసులకు డిజిటల్ ఎల్ఈడి డిస్‌ప్లే బోర్డు, 66 సోలార్ రెడ్ బ్లింకింగ్ స్టడ్స్, 4 అధునాతన మూవబుల్ బారికేడ్స్‌ను దాతలు అందజేశారు. అనంతరం దాతలైన కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం, గోల్డ్ షాప్ ప్రభాకర్, డి.ఈ. ఫణీ కుమార్‌లకు ఎస్పీ జ్ఞాపికలు అందజేశారు.
ముఖ్య రద్దీ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో రోడ్డు స్పష్టంగా కనిపించేలా సోలార్ రెడ్ బ్లింకింగ్ స్టడ్స్‌ను త్వరలో మరింత సంఖ్యలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసుధన్ రావు, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## ఓర్వకల్ ఉరుసు సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలను ప్రారంభించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాశిరెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి



**ఓర్వకల్ ప్రతినిధి, ఫిబ్రవరి 21, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్ మండల కేంద్రంలోకబడ్డీ పోటీలకు మొదటి బహుమతి ఇవ్వడం మాత్రమే కాకుండా, ఆటగాళ్ల భద్రతను దృష్టిలో పెట్టుకుని తన సొంత ఖర్చులతో గ్రౌండ్‌కు మ్యాట్ ఏర్పాటు చేసి రిబ్బన్ కటింగ్‌తో పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ పోటీలలో ఏకంగా 28 జట్లు పాల్గొనడం జరిగింది. యువతలో క్రీడా స్ఫూర్తిని



పెంచే మంచి ప్రయత్నం ఇదిఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉస్మాన్ వలి బాషా గారు, శివకృష్ణా రెడ్డి, శంకర్ రెడ్డి, నాగలింగేశ్వర రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కోటేశ్వర రెడ్డి, టి. గంగాధరెడ్డి రాజమోహనరెడ్డి అల్లస్వామి( జగన్ ), హరి కృష్ణ, రఫీ, దిలీప్, సతీష్, కురుపయ్య జెల్ల కృష్ణ చెట్ల. క్రిస్టఫర్ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,యువతకు అండగా గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహంగా కార్యక్రమం విజయవంతంగా సాగుతుంది

# కలెక్టరేట్ ఆవరణలో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, బ్యూరోఫిబ్రవరి 21 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణలో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్వయంగా పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించారు.కలెక్టరేట్ ప్రధాన ఆవరణతో పాటు పి.జి.ఆర్.ఎస్ హాల్ పరిసరాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టారు. చెత్త, వ్యర్థ పదార్థాలను తొలగించి, ఒక చిన్న కాగితం కూడా కనపడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్, వివిధ విభాగాల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది చురుకుగా పాల్గొని పరిశుభ్రతపై తమ నిబద్ధతను చాటారు. ప్రతి ఒక్కరూ సమిష్టి బాధ్యతగా భావించి శుభ్రత కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమక్షంలో సిబ్బంది అందరూ "స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేశారు. పరిశుభ్రమైన కార్యాలయ వాతావరణం



ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని, శుభ్రతను జీవిత విధానంగా అవలంబించాల్సిన అవసరాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



# హిందుత్వాన్ని దెబ్బతీయాలన్నదే వైసీపీ ధోరణి : మంత్రి టీజీ భరత్

### తిరుమల లడ్డూ నెయ్యి కల్తీపై జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 21)**
కర్నూలు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కూటమి నాయకుల పత్రికా సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ విషయంలో వైసీపీ వ్యవహరించిన తీరు చూస్తుంటే హిందుత్వాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశం ఉందేమో అన్న అనుమానం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. వైసీపీ అధినేత జగన్ తిరుమలకు వెళ్లి స్వామి వద్ద క్షమాపణలు చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. వైసీపీ నాయకుల ధోరణి ఇప్పటికీ మారలేదని, పార్టీ అధ్యక్ష పదవి నుంచి జగన్‌ను మార్చి మరో వ్యక్తిని ఎన్నుకుంటే ముఖ్యమైన అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 2039 వరకు కూటమి అధికారంలో ఉంటుందని సీనియర్ ఐఏఎస్ అధికారులు తనతో చెప్పారని మంత్రి తెలిపారు. కూటమి పాలన ఎంత సమర్థంగా కొనసాగుతోందో దీనితో స్పష్టమవుతోందన్నారు. వెంకటేశ్వర స్వామి విషయంలో వైసీపీ నేతల ప్రవర్తనను వారి కుటుంబ సభ్యులే సమర్థించరని ఆయన వ్యాఖ్యానించారు.ఈ మీడియా సమావేశంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె క్రిష్ణమ్మ, జనసేన జిల్లా అధ్యక్షుడు సురేష్, బీజేపీ నాయకుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆధైర్య పడవద్దు కష్టాల్లో అండగా ఉంటా

### పలువురు కుటుంబాలను పరామర్శించిన పల్లె



**శ్రీ సత్య సాయి, కొత్త చెరువు 21,(రిపబ్లిక్ న్యూస్):**
మీ కష్టాల్లో పల్లె కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు టీడీపీ మహిళా నాయకురాలు రాధమ్మ కుమారుడికి ఇటీవల వివాహం జరగడంతో ఆమె నివాసానికి వెళ్లి పెళ్లి కుమారుడు ఆంజనేయులు ,పెళ్లి కుమార్తె నవ్య సాయి నూతన వధూవరులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీర్వదించారు. టీడీపీ అభివృద్ధికి టిడిపి మహిళా నాయకురాలు రాధమ్మ ఆమె భర్త బాబు కష్టపడి పనిచేసే కార్యకర్తలు అని కొనియాడారు. ఏ కష్టం వచ్చినా ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పల్లె కుటుంబం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొత్త చెరువులో వెంకట గారి పల్లి చెందిన ప్రసాద్ సతీమణి జ్యోతి అనారోగ్యంతో బాధపడుతూ మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. జ్యోతి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు పొంది త్వరగా కోలుకొని ఆరోగ్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.
బీసీ కాలనీలో టిడిపి కార్యకర్త శ్రీనివాసులు సతీమణి కళావతి కిడ్నీ సమస్యతో బాధపడుతూ మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ రెడ్డి పరామర్శించారు. వైద్యుల సలహా మేరకు మందులు వాడి త్వరగా కోలుకోవాలని సూచించారు. మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అధైర్య పడవద్దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు ,సీనియర్ నాయకులు శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ , రిటైర్డ్ ఉపాధ్యాయులు సహకార సొసైటీ అధ్యక్షులు నాగేంద్రప్రసాద్, అంబులెన్స్ రమేష్ కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దగ్గుపాటి అశ్రితకు యూత్ ఐకాన్ అవార్డ్

### 25 కుటుంబాలను దత్తత తీసుకున్న అశ్రిత

### ఈ అవార్డు తనపై బాధ్యత పెంచిందన్న దగ్గుపాటి అశ్రిత



**అనంతపురం సంక్షేమం, ఫిబ్రవరి 21,( రిపబ్లిక్ న్యూస్ ):**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి అశ్రితకు యూత్ ఐకాన్ యువశ్రీ అవార్డ్ లభించింది. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారి చేతుల మీదుగా ఆమె ఈ అవార్డు అందుకున్నారు. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ మాజీ జానపద అకాడమీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా, ప్రపంచ కవల సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక శాఖ చైర్మన్ పొడపాటి తేజస్విని, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ఏపీ సాంస్కృతి అకాడమీ చైర్మన్ విల్సన్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత నర్సంశెట్టి ఉమామహేశ్వరరావు, ప్రసిద్ధ కవులు పాల్గొన్నారు. ఇదే వేదికగా తివర్ణ ఫౌండేష్ వారు పలు రంగాల్లో రాణిస్తున్న వారికి, ప్రజా సేవ చేస్తున్న వారికి అవార్డుల ప్రదానం చేశారు. ఇందులో భాగంగా దగ్గుపాటి అశ్రితకు యూత్ ఐకాన్ తో అవార్డ్ తో పాటు యువశ్రీ పురస్కారం దక్కింది. వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. చిన్న వయసులోనే తన చదువులకు కొనసాగిస్తూ సామాజిక బాధ్యతగా సమాజ సేవకు కృషి చేస్తున్న దగ్గుపాటి అశ్రితకు ఈ పురష్కారం దక్కిందన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా ఆమె అనంతపురం నగరంలో మొట్టమొదటగా స్పందించి దగ్గుపాటి ఫౌండేష్ ఆధ్వర్యంలో 25 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఆయా కుటుంబాల స్థితిగతులు మార్చేలా అధికారులతో కలిసి ప్రణాళిక చేస్తున్నారు. దీంతో పాటు ప్లాస్టిక్ నిర్మూలనలో కూడా తన వంతు పాత్ర పోషిస్తున్నారు. అంతే కాకుండా దగ్గుపాటి ఫౌండేషన్ ద్వారా వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అశ్రిత నేటి యువతకు స్ఫూర్తిగా ఉంటారని త్రివర్ణ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా దగ్గుపాటి అశ్రిత మాట్లాడుతూ సమాజం కోసం తమ వంతుగా ఏదో ఒకటి చేయాలన్న ఉద్దేశ్యంతో దగ్గుపాటి ఫౌండేషన్ ని స్థాపించామన్నారు. తన తండ్రి దగ్గుపాటి ప్రసాద్ సహకారంతో ఇప్పటికే కొన్ని సేవా కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని.. ఇది తనపై బాధ్యతను మరింత పెంచిందని దగ్గుపాటి అశ్రిత తెలిపారు.

# వైద్య రంగంలో నిరంతర శోధన తప్పనిసరి

### డా. పి చంద్రశేఖర్ -ఆవిష్కరణలతోనే రోగులకు ఖచ్చితమైన చికిత్సలు

### OSSAPOCON-2026 రాష్ట్రస్థాయి సదస్సులో వైస్ ఛాన్సలర్ వ్యాఖ్యలు






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఫిబ్రవరి 21)**
వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలు నిరంతరం జరుగుతుంటాయని, వాటిని వైద్యులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండడం అత్యంత అవసరమని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు మెడికల్ కాలేజీలో ఆర్థోపెడిక్ సర్జన్స్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరుగుతున్న 55వ OSSAPOC-ON2026 రాష్ట్రస్థాయి మూడు రోజుల ఆర్థోపెడిక్ కాన్ఫరెన్స్ రెండో రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాస్త్రంలో కొత్త ఆవిష్కరణలను వైద్యులు నిరంతరం అధ్యయనం చేస్తేనే రోగులకు మరింత మెరుగైన, ఖచ్చితమైన చికిత్సలు అందించగలమన్నారు. ఈ దిశగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎప్పటికప్పుడు ప్రోత్సాహం అందిస్తోందని, రీసెర్చ్ కార్యకలాపాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు.
రాష్ట్రస్థాయి ఆర్థోపెడిక్ సదస్సును కర్నూలు మెడికల్ కాలేజీ నిర్వహించడం మంచి పరిణామమని పేర్కొన్న ఆయన, ఆర్థోపెడిక్ విభాగంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలు వైద్యులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రెండో రోజు కాన్ఫరెన్స్‌కు రిజిస్ట్రేషన్ చేసుకున్న 1200 మంది వైద్యులు హాజరయ్యారని తెలిపారు. మెడికల్ ఎడ్యుకేషన్ వ్యవస్థలో రీసెర్చ్, స్కిల్ డెవలప్‌మెంట్, పేషెంట్ సేఫ్టీ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. శిక్షణతో పాటు సేవా భావాన్ని కూడా పెంపొందించాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు.
ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా మరియు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణులు పాల్గొని ట్రామా మేనేజ్‌మెంట్, స్పైన్ సర్జరీ, జాయింట్ రీప్లేస్‌మెంట్, స్పోర్ట్స్ ఇంజరీలు, పిల్లల ఆర్థోపెడిక్స్ వంటి అంశాలపై డిబేట్లు, పేపర్ ప్రజెంటేషన్లు, అధునాతన ప్రొసీజర్లపై వివరాలు అందజేయనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎడియంఇ, ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ, ఏ.డి.ఎం.ఇ & సూపరిండెంట్ డా. వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ అధ్యక్షుడు డా. అశోక్ కుమార్, కార్యదర్శి డా. విజయ కృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ చైర్మన్ డా. శ్రీనివాసులు, కార్యదర్శులు ఇలియాస్ భాష, కో–చైర్మన్ డా. రమణ, సైంటిఫిక్ కమిటీ సభ్యులు డా. రాజయ్య, డా. అచ్యుత రావు, జాయింట్ సెక్రటరీ డా. రాజేష్, ఏపీఎంసీ అబ్జర్వర్ డా. వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో అంతర్జాతీయ ఫిడే రేటింగ్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం

### లి ప్రారంభించిన రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి.లి

### రెండు రోజులపాటు జరిగే టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు, తెలుగు రాష్ట్రాల జిల్లాల నుండి 300 మంది పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు.

### లి విజేతలకు 3 లక్ష రూపాయల నగదు బహుమతులు,ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ఆదివారం పంపిణీ



**నంద్యాల ఫిబ్రవరి 21 (రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో అంతర్జాతీయ ఫిడే రేటింగ్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ శనివారం నంద్యాల రామకృష్ణ పీజీ కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది.
ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి టోర్నమెంట్ లాంచనంగా ప్రారంభించారు. టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్ ను డాక్టర్ రవికృష్ణ, రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత రెడ్డి చెస్ బోర్డుపై పావులు కదిలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెట్టే క్రీడ అని, నంద్యాలలో అంతర్జాతీయ రేటింగ్ టోర్నమెంట్ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. చెస్ అభివృద్ధి కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.విద్యార్థులను చదువుతోపాటు క్రీడలల్లో ప్రోత్సహించాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు,తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ క్రీడాకారులలో ఏకాగ్రత ఇనుముడింప చేస్తుందని, గెలుపు ఓటములను స్వీకరించే మానసిక స్థైర్యం అలవడుతుందని తద్వారా జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమైన ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులపై మార్కులు,ర్యాంకులు కోసం ఒత్తిడి పెంచరాదని, చదువుతోపాటు క్రీడలు, కళలలో ప్రోత్సహించడం ద్వారా వారికి మానసిక వికాసం జరుగుతుందని అన్నారు. జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఉన్న వివిధ జిల్లాల నుండి 300 మంది పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. విజేతలకు 3 లక్ష రూపాయల నగదు బహుమతులు, ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ఆదివారం సాయంత్రం ప్రదానం చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్బిటర్ ఫణి కుమార్,డిప్యూటీ చీఫ్ ఆర్బిటర్ మణికంఠ,నంద్యాల జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, టోర్నమెంట్ నిర్వాహకురాలు సుజాత, క్రీడాకారులు, కోచ్ లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

